Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 188 పేజీలు 8 వెల : 5 మంగళవారం 20 జనవరి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489





## గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

**తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశాం**

**ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం**

**తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు**

అమరావతి: ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్ కల్పించే బాధ్యత తనదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ చిరునామాగా మారిందని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నానికి వేల కోట్ల రూపాయలపెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. 2026లో డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్‌లు వస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తామని సీఎం ప్రకటించారు. స్విట్జర్లాండ్ జ్యూరిక్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. జ్యూరిక్‌లో రెండోసారి తెలుగు డయాస్పోరాతో సీఎం, మంత్రులు సమావేశమైయ్యారు. డయాస్పోరా భేటీ కోసం జ్యూరిక్ వచ్చిన ఐరోపాలోని 20 దేశాల ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. సంక్రాంతి పోటీలు నిర్వహించిన స్విట్జర్లాండ్ తెలుగు సంఘం విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచానికే సేవలు అందించే నాయకత్వం భారత్ సొంతమని వ్యాఖ్యానించారు. ఇతర దేశస్థులతో భారతీయులు పాలునీళ్లలా కలిసిపోతారని అన్నారు. తన ఆలోచలను అన్నీ ఎప్పుడూ నూతనంగా ఉంటాయని తెలిపారు. ఉద్యోగాలు చేయడం కాదని.. ఉపాధి కల్పించేలా తయారుకావాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటప్రెన్యూర్ నినాదంతో తాము ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఎన్ఐఆర్‌లను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.50 కోట్ల కార్పస్‌ఫండ్ ఇస్తామని తెలిపారు.



2లో..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తాం

**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేస్తాం**

**విజయనగరం ఎంపి ఎంపీ అప్పలనాయుడు వెల్లడి**



2లో..

## జగన్ పాలనలో ప్రజలకు అనేక ఇక్కట్లు

**ప్రజలనుంచి వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం**

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ విమర్శలు**

## ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు

**ఏపీ ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి**



అమరావతి:తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ ఐటీశాఖ మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ..సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు అని లోకేశ్ అన్నారు.

అంతకుముందు మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద

ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

## నేతన్నలకు ప్రభుత్వం శుభవార్త

**థ్రిఫ్ట్ నిధులు విడుద చేసినట్లు మంత్రి సవిత వెల్లడి**



అమరావతి: ఏపీలో నేతన్నలకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. చేనేతలకు సంబంధించి థ్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీ మంత్రి సవిత మీడియాకు వెల్లడించారు. 2025-26కు సంబంధించి మొదటి విడత నిధులను విడుదల చేశామని పేర్కొన్నారు. 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామని వెల్లడించారు. నిధుల విడుదలతో 5,726 నేతన్నలకు లబ్ధి చేకూరనుందని చెప్పుకొచ్చారు.

సంక్రాంతి ముందు రూ.5 కోట్ల ఆప్కో బకాయిలు చెల్లించామని మంత్రి సవిత ప్రస్తావించారు. డిసెంబరులో రూ.2.42 కోట్ల బకాయిలను ఆప్కో చెల్లించిందని గుర్తుచేశారు. రెండు నెలల వ్యవధిలో రూ.9 కోట్లకు పైగా నేతన్నలకు అందజేశామని వివరించారు. చేనేత రంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా థ్రిఫ్ట్ ఫండ్ నిధుల విడుదలపై కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితకు చేనేత సహకార సంఘ ప్రతినిధులు, నేతన్నలు ధన్యవాదాలు తెలిపారు.

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు



2లో..

**పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్**

**ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ**

ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.



2లో..

## సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

**పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం**

**8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే**

**కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం**

**మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ**

గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు.



2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**బోధన్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**రేవంత్ రెడ్డి నిలువెల్లా తెలంగాణ ద్రోహి..**

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**షకీల్ నాయకత్వంలో 36 కౌన్సిలర్ స్థానాలు బీఆర్ఎస్‌వే**

**మహిళలకు రూ.2,500 హామీ మోసం.. ఒక్కో మహిళకు రూ.60 వేల బాకీ రైతులను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ పాలన అవినీతి కుంభకోణాల్లో కాంగ్రెస్ మంత్రులు కేసీఆర్ మాత్రమే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



## మేడారంలో గద్దెల పునఃప్రారంభం

ములుగు: మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## స్పీకర్‌పై బిజెపి కోర్టు ధిక్కరణ కేసు

**నోటీసులు జారీ చేసిన సుప్రీం**

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం



చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అదేవిధంగా మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్‌లపై కలిపి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది.

## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్చు



2లో..



**ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా**

**బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి**

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తాం

విజయనగరం: ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తామని విజయనగరం ఎంపీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ వరకు కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు 16 నెలల్లో చేసి చూపించారని అన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు అని ఎంపీ అన్నారు. తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని చెప్పారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీచేసే అంశంపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు వెల్లడించారు. బీఆర్ఎస్, వైసీపీ కుమ్మక్కై సీఎం చంద్రబాబు మీద ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నదీ జలాలపై బురద రాజకీయాలు చేస్తున్నారని ÷ర్ అయ్యారు. జగన్ కోర్టుకు హాజరైతే బీఆర్ఎస్ వాళ్లు ఫ్లెక్సీలు పెట్టి స్వాగతం చెబుతున్నారని.. కేటీఆర్ ఖమ్మం వెళ్తే వైసీపీ నేతలు ఫ్లెక్సీలు పెడతారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, బీఆర్ఎస్.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని ఎంపీ అన్నారు.

మాజీ సీఎం జగన్ బెంగళూరులో కూర్చుని కుట్రలు చేస్తున్నారని విజయనగరం ఎంపీ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు కూడా బెంగళూరు ప్యాలెస్ నుంచే కుట్రలో భాగమవుతున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉండి రాయలసీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. జగన్,
బీఆర్ఎస్ నాయకులు సొంత వ్యాపారం కోసం కాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారైనా ప్రజల సమస్యలపై చర్చించారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీల నాయకులు టీడీపీపై అసూయపడుతున్నారని అప్పలనాయుడు అన్నారు.

## జగన్ పాలనలో ప్రజలకు అనేక ఇక్కట్లు

అమరావతి:గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి చేపట్టిన దుశ్చర్యలు, అక్రమాల వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. జగన్ హయాంలో అంతా కూడా దోపిడి చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఎన్ఎండీ ఫరూక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతి వేదికగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మీడియాతో మాట్లాడారు. సమస్య అంటూ తెలుగుదేశం పార్టీ గుమ్మం తొక్కిన వాటిల్లో 90 శాతం పిటిషన్లు జగన్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయని వెల్లడించారు. జగన్ రెడ్డి దానికి కూడా క్రెడిట్ కావాలంటాడేమో మరి అని ఎద్దేవా చేశారు. ఆయన ఫొటోలు పెట్టుకుంటే అది క్రెడిట్ ఎలా అవుతుందని సెటైర్లు గుప్పించారు. వైసీపీ పాలనలో ఒక్కటి కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన దానికి జగన్ రెడ్డిదే క్రెడిట్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. భోగాపురం ఎయిర్ పోర్టును వ్యతిరేకించిన జగన్ రెడ్డి.. ఇటీవల ట్రైయిల్ రన్ నేపథ్యంలో క్రెడిట్ నాదే అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అధికారంలోకి రావడంతోనే ప్రజావేదికను కూల్చివేశారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి హంద్రీనీవా నదికి చేసిందేంటి..? అని మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమి చేసినందుకు జగన్ రెడ్డి క్రెడిట్ ఇవ్వాలో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజల తరపున పోరాటాలు
చేసినందుకు టీడీపీ నాయకుల మీద జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారన్ని ÷ర్ అయ్యారు. దానికి సంబంధించిన క్రెడిట్ మాత్రం జగన్ రెడ్డికే ఇవ్వాలని ఎద్దేవా చేశారు. వారానికి ఒకసారి తాడేపల్లి ఫ్యాలెస్‌కి వస్తారని.. తన అనుకూల మీడియా ముందు నాలుగు గోడల మధ్య ఏదో గంటల తరబడి ప్రెస్ మీట్లు పెడతారని సెటైర్లు గుప్పించారు. మీడియా సమావేశం కాగానే వెంటనే బెంగళూరు వెళ్లిపోతారని.. అందుకే జగన్ రెడ్డిని కేర్‌ఆఫ్ బెంగళూరు అనేదని దెప్పిపొడిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని అమరావతిని కనీసం 33 వేల ఎకరాల్లో నిర్మించాలని అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేసరికి అదే అమరావతిపై ఇష్టానుసారంగా మాట్లాడి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు



న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం



బోధన్:బోధన్ పట్టణ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, మాజీ ఎమ్మెల్యే షకీల్ హయాంలో మంజూరైన పనులను కూడా నిలిపివేసి ప్రజలను శిక్షిస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బోధన్ పట్టణం లో జరిగిన బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... బోధన్ పై గులాబీ జెండా ఖాయం అన్నారు. బోధన్ టౌన్ మీటింగ్ చూస్తుంటే నియోజకవర్గ, జిల్లా స్థాయి సభలా ఉందని, ప్రజల ఉత్సాహం చూస్తుంటే బోధన్ మున్సిపాలిటీపై మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షకీల్ నాయకత్వంలో 36 మంది కౌన్సిలర్లు భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో షకీల్ బోధన్ అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయించారని, అందులో 60 కోట్ల పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అయితే గత రెండేళ్లుగా ఇక్కడి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 40 కోట్ల పనులను చేయకుండా అడ్డుకుందని విమర్శించారు. రోడ్లన్నీ గుంతల మయంగా మారినా కనీసం మరమ్మతులు కూడా చేయలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ÷ండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. సివిల్ సప్లైస్, లిక్కర్, బొగ్గు కుంభకోణాల్లో మంత్రులు, సీఎం వాటాల కోసం కొట్టుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డిల మధ్య వాటాల పంపకాల్లో తేడాలు వచ్చి రోడ్డున పడ్డారని ఎద్దేవా చేశారు. షకీల్ హయాంలో పగడపల్లి వద్ద నదిపై చెక్ డ్యాం నిర్మించి రైతులకు మేలు చేశామని, ఇప్పుడున్న ఇరిగేషన్ శాఖ మంత్రి, స్థానిక పెద్ద మనుషులు ఒక్క కొత్త చెక్ డ్యాం ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నించారు. ÷లంగాణ ఉద్యమకారులపై తుపాకీ పట్టుకొని తిరిగిన చరిత్ర రేవంత్ రెడ్డిదని, అటువంటి వ్యక్తికి బీఆర్ఎస్ జెండాను తాకే నైతిక అర్హత లేదని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ముఖ్యమంత్రి స్థాయి నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ తెలంగాణ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కొనడానికి డబ్బు సంచులతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని, ఆయన ఒక తెలంగాణ ద్రోహి అని విమర్శించారు.

చంద్రబాబు నాయుడు చెప్పుచేతల్లో నడిచే రేవంత్ రెడ్డికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు.

÷లంగాణ రాష్ట్ర ఏర్పాటు కు చంద్రబాబు నాయుడు అడ్డు పడ్డాడు కాబట్టే తెలంగాణా ప్రజలు తెలుగుదేశం పార్టీ ని తెలంగాణ నుండి ఆంధ్రకు పంపించారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యంగా మహిళలకు, వృద్ధులకు ఇచ్చిన మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఈ రెండేళ్లలో ఆ డబ్బులు ఇవ్వకుండా మహిళలను మోసం చేశారు. అంటే ఒక్కో మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 60,000 బాకీ పడింది' అని ప్రశాంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించారు. రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీల వీడియోలను (పెన్షన్ పెంపు, మహిళలకు ఆర్థిక సాయం) ప్రతి ఇంటికి వెళ్లి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'మాట తప్పిన కాంగ్రెస్ కు ఓటు ఎందుకు వేయాలి?' అని ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు.

తెలంగాణ ప్రజలకు కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష
అని, బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బోధన్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టికెట్ ఎవరికి వచ్చినా, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బోధన్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు షకీల్, జిల్లా పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, గణేష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్, గిర్ధవర్ గంగారెడ్డి, నర్సింగ్ రావు మాజీ జెడ్పిటిసి లు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపిటిసి లు, పార్టీ ప్రతినిధులు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష



హైదరాబాద్:సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷ళ్లైను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్చు



ఖమ్మం: రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు
అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

## వీధి కుక్కలను చంపడం దారుణం

హైదరాబాద్: వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ
దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు.

ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

## నోబెల్ శాంతి బహుమతిపై ట్రంప్ మారోమారు అసహనం

వాషింగ్టన్: తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని, అయినా తనకు నోబెల్ బహుమతి ఇవ్వలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు ట్రంప్ ఓ లేఖ రాశారు. ఇకపై శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నానని ట్రంప్ ఆ లేఖలో పేర్కొన్నారు. నార్వే ప్రధానికి ట్రంప్ రాసిన లేఖ లీక్ కావడం చర్చనీయాంశంగా మారింది. శాంతి ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైనది అయినప్పటికీ, ఇకపై తాను ఆ దిశగా ఆలోచించనని ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించి మాత్రమే తాను ఆలోచిస్తానని చెప్పారు. తనకు నోబెల్ బహుమతి రానందునే ప్రపంచ వ్యవహారాల పట్ల తన దృక్పథం మారిందని ఆ లేఖలో ట్రంప్ పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడం వల్ల కలిగిన నిరాశ నుంచే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాన్ని ప్రారంభించానని ఆ లేఖ ద్వారా ట్రంప్ పరోక్షంగా అంగీకరించారని పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ అభిప్రాయపడింది. కాగా, అమెరికా అధ్యక్షుడి నుంచి తాను ఓ లేఖను అందుకున్నట్టు నార్వే ప్రధాన మంత్రి స్టోర్ స్థానిక వార్తాపత్రిక 'ఆఫ్టెన్‌పోస్టెన్'కు వెల్లడించారు. నార్వే, ఫిన్లాండ్, ఇతర ఐరోపా దేశాలపై సుంకాలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి తాను ట్రంప్‌నకు ఒక లేఖ పంపానని తెలిపారు. ఆ లేఖకు ప్రతిస్పందనగా ట్రంప్ తన అసంతృప్తిని వెల్లడించారని స్టోర్ పేర్కొన్నారు. ట్రంప్ నుంచి తనకు వచ్చిన లేఖలో ఉన్న విషయాలు పైన పేర్కొన్నవే అని కూడా స్టోర్ ధ్రువీకరించారు.

## సి మిత్రకు భారీగా స్పందన

హైదరాబాద్: సైబర్ నేరాల బాధితులకు భరోసా కల్పించే దిశగా హైదరాబాద్ పోలీసులు మరో కీలక ముందడుగు వేశారు. బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే ఫిర్యాదు చేసేలా రూపొందించిన వినూత్న కార్యక్రమమే 'సీ-మిత్ర' ఈ కార్యక్రమం
జనవరి 9వ తేదీన సీ-మిత్ర కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ఇది అమల్లోకి వచ్చిన మొదటి 10 రోజుల్లోనే దాదాపు 1000 మంది సైబర్ బాధితులకు ఫోన్ కాల్స్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. రోజుకు సగటున 100 మంది బాధితులతో వర్చువల్‌గా పోలీసులు సంభాషిస్తున్నారని పేర్కొన్నారు. సీ-మిత్రలో ప్రత్యేకంగా నియమించిన వర్చువల్ పోలీస్ బృందం, సైబర్ బాధితులతో నేరుగా మాట్లాడుతున్నారని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. నేరం ఎలా జరిగిందో తెలుసుకోవడం, అవసరమైన వివరాలు సేకరించడం, ఫిర్యాదు ఎలా చేయాలో మార్గనిర్దేశర చేయడం వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు. దీంతో బాధితుల్లో భయం తగ్గి, పోలీసులపై నమ్మకం పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. సీ-మిత్ర కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే 200కి పైగా ఫిర్యాదు డ్రాఫ్ట్‌లు సిద్ధం చేశామని పోలీసులు వెల్లడించారు. బాధితుల సమాచారం ఆధారంగా ఆటోమేటిక్‌గా కంప్లైంట్ ముసాయిదా తయారు చేసినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్ట్‌లు బాధితులకు పంపించి, వారు సంతకం చేసిన తర్వాత తదుపరి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 100కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని పోలీసులు తెలిపారు. సైబర్ నేరాలపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారమని, ఇది సీ-మిత్ర కార్యక్రమం విజయానికి నిదర్శనంగా అధికారులు పేర్కొంటున్నారు. సీ-మిత్రలో మరో కీలక అంశం ఏమిటంటే.. బాధితులు 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే, వెంటనే సీ-మిత్ర బృందం స్పందిస్తోంది. ఎఫ్ఐఆర్ నమోదు అయిన తర్వాత, దాని కాపీని నేరుగా బాధితుల మొబైల్‌కు మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు. దీంతో పారదర్శకత పెరిగి, బాధితులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. డిజిటల్ సదుపాయాలు లేని బాధితుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బషీర్‌బాగ్ సైబర్
క్రైమ్ స్టేషన్‌లో సంతకం చేసిన ఫిర్యాదు పత్రాలను పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపే వెసులుబాటు కల్పించారు. సీ-మిత్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు 24 మంది సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. రెండు షిఫ్ట్‌ల్లోసేవలు అందిస్తున్నారు. బాధితుల కోసం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వర్చువల్ హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉంది. ఈ సమయంలో సైబర్ నేరాలకు సంబంధించిన అన్ని సందేహాలకు సీ-మిత్ర బృందం సమాధానాలు ఇస్తోంది.

## దేవాలయాల ఇనాం భూములను ఆక్రమించుకోకుండా కాపాడండి... ఉసుకప్ప పెద్దయ్య



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామం కాపురస్తుడైన ఉసుకప్ప పెద్దయ్య (పూజారి) ०/శీ హుసేని అను నేను వ్రాసుకున్న విన్నపం ఏమనగా చిలకల డోన గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ +ఝ 65ూ 65దీ 65జ లో విస్తీర్ణం 7 ఎకరాలు కలదుమా తాతల కాలం నుండి వంశపర్యాపరంగా ఇప్పటివరకు మేము లక్ష్మమ్మ అవ్వ గుడి పూజారులుగా కొనసాగుతున్నాము. లక్ష్మమ్మ అవ్వ గుడి ఇనాం భూమి సర్వే నంబర్ 65ూ 65దీ,65జ నందు మొత్తం 7.00 ఎకరాల భూమి కలదు. లక్ష్మమ్మ అవ్వ గుడి ఇనాం భూమిను పక్క పొలం లో వారు ఆక్రమించడం జరిగింది. అందులో గోనె పోగు నీలమ్మ,గోనె పోగు దేవారం ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ , ఫేక్ డెత్ సర్టిఫికెట్ ను తీసుకొని రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతున్నారు భాస్కర్ యాదవ్ అండ దండ తో సరైన ఆధారాలు లేకపోయినా
డబ్బులు ఇస్తే పని అవుతుందని ఇనాం భూమి పట్టా కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూన్నారు. లక్ష్మమ్మ గుడి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం,కు సంబంధించిన ఇనాం భూములను ఎవ్వరికీ కూడా ఎటువంటి పట్టాలు మంజూరు చేయ రాదని, మరియు భూమి నీ ఆక్రమించి సాగు చేసుకుంటున్న వారిని భూమి నుంచి ఖాళీ చేయించి గుడి భూమీ నీ లక్ష్మమ్మ అవ్వ గుడి పూజారి గా కొనసాగుతున్న మాకు అనుమతిని ఇవ్వాలని తమరిని విన్నవించుకుంటున్నాను.

## భారత్ మాతాకీ జై ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ?**

ఎమ్మిగనూరు జనవరి 19పట్టణం నందు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పార్టీని అభివృద్ధి పథంలో నడపడానికి అందరి తోడ్పాటు చాలా అవసరం దీనిలో భాగంగా రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సూచన మేరకు ఎమ్మిగనూరు పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా బండ రవికుమార్ ను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో నియోజవర్గ మాజీ కోకిన్వీనర్ తొగట నరసింహులు . సీనియర్ నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న , 3 వ ఇంచార్జ్ గనప విరేష్ గారు ,పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత శివ, ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ ,రమణ కార్యదర్శి , రాఘవేంద్ర ,టైలర్ రవి,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాజేశ్వరి, జ్యోతి, కార్యకర్తలు గౌడు ,మధు ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

హైదరాబాద్: కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై ÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

# పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

హైదరాబాద్: పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు.

# ఘనంగా మహారాణా ప్రతాప్ వర్ధంతి.

**నిర్మల్:ఉత్తేజిత ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో మహారాణా ప్రతాప్ వర్ధంతిని రాజ్ పుత్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బతుకమ్మ ఘాట్ పై గల మహారాణా ప్రతాప్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజేందర్ సింగ్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ్ సింగ్, సంఘ సభ్యులు కిషన్ సింగ్, నారాయణ సింగ్, సాయి సింగ్, ఆనంద్ సింగ్, ఠాకూర్ భరత్, రాజు సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్యనారాయణ టెంపుల్ లో ధార్మిక కార్యక్రమాలు

### ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 19 :**



పవిత్ర మాఘమాసాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి టెంపుల్ లో తిరుమల
తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి మరియు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు స్థానిక భక్త సమాజంచే భజనలు, ఆదిత్యహృదయం పారాయణం, తెలుగు పండితులు మరియు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డిచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్లూరి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, జి.భాస్కర రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి, సాయిరాం విద్యాసంస్థల అధినేత సుధాకర రెడ్డితో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 19:**

నందికొట్కూరు మున్సిపాలిటీలో వాటర్ మాన్ గా పనిచేస్తున్న మారేన్న చనిపోవడంతో వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి 1985 -86 బ్యాచ్ 10వ, తరగతి చదివిన మిత్రులు ఆర్థిక సహాయంగా రూ 65వేలు మరి నిత్య సరుకులతో కలుపుకొని దాదాపు లక్ష రూపాయలు మారన్న కుటుంబానికి వెంకటరమణ, రూ 2వేలు, శ్యామ్ సుందర్ రూ 10 వేలు, అలగనూరు శేఖర్ రూ 5వే లు, బద్రీనాథ్ రూ 4వేలు, సురేష్ రెడ్డి రూ 4వేలు, రామయ్య రూ 3వేలు ఇతర మిత్రులు సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్యామ సుందర్,వైకే విజయుడు, కే వెంకటేశ్వర్లు, అలగనూరు శేఖర్ కే.రాంభూపాల్,సీనియర్ జర్నలిస్టు. బాల నాయుడు,కే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ డా. నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

. ఎమ్మిగనూరు జనవరి 19 ఎంఆరచవతీతీచ కార్యాలయ ప్రాంగణంలో మహాత్మా గాంధీ బ్లడ్ బ్యాంక్ ఎమ్మిగనూరు వారి ఆధ్వర్యంలో గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారి సూచనల మేరకు ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ సందర్భంగా శ్రీ డా. ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించి మహానేతకు ఘనమైన స్మరణ చేశారు.-ఈ కార్యక్రమంలో మొత్తం 152 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఎన్టీఆర్ గారు చూపిన సేవాభావానికి నిజమైన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, మూడు మండలాలు మరియు పట్టణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, శ్రీ ఎన్టీఆర్ అభిమానులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ జి. నాగమునిని

### :మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు ...

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 19:**



కర్నూలు నగరం లో సోమవారం డోన్, బేతంచర్లకు చెందిన టిడిపి నాయకులు జిల్లా కోర్టు లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ జి నాగముని కి కూటమి ప్రభుత్వం రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో గొప్ప పదవులను చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం పూలమాలలు వేసి శాలువతో సత్కారం చేశారు. కార్యక్రమంలో శ్రీవిద్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు అనిత, విజయలక్ష్మి, మధు కుమార్, అశోక్, నిసార్, విజయ్ కుమార్, బుజ్జి, గోపాల్, సురేంద్ర, అరుణ్, భాష తదితరులు పాల్గొన్నారు.

# పిపిప విధానంతో వైద్యసేవలు మరింత ఖరీదు

అమరావతి: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణెళి పేదలకు పెద్ద దెబ్బని ఓవైపు లెఫ్ట పార్టీలు, మరోవైపు వైకాపాలు గగ్గోలు పెడుతుండగా వాటిని అధికార కూటమి తిరస్కరిస్తోంది. దీనిప ఐ పరస్పర విమర్శలతో ప్రజలను ఏమారుస్తున్నారు తప్ప అసలు విషయం బోధపడడం లేదు. పిపిసి విధానంలో ముఖ్యమైన సేవలన్నీ ప్రైవేటుపరం అయితే ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసినట్లు అవుతుందన్నది ప్రధాన ఆరోపణ. అలాంటిదేమీ లేదని కూటమి చెబుతోంది. ప్రభుత్వ అజమాయిషీలో ఆస్పత్రులు ఉన్నా,సర్కారీ సేవలు అందుబాటులో ఉన్నప్పుడే కార్పొరేట్ల దోపిడీకి రోగులు ఆస్తులు అమ్ముకుంటున్నారు. ఆరోగ్యశ్రీ వంటివి ఉన్నా లేనట్లే. కరోనాలో వైద్యం కార్పొరేటీకరణ వలన ప్రజలు ఆరోగ్య సేవలందక పడ్డ దయనీయ దృశ్యాలను చూశాం. కేంద్రం ఆదేశాల మేరకు అన్ని సేవలకు పిపిపి అంటే పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఊహకందదని లెఫ్ట్ నేతలు ఆరోపిస్తున్నారు.

నయా ఉదార విధానాల యుగంలో ప్రపంచంలోని పాలకులు ఉచ్చరిస్తున్న తారకమంత్రం పిపిపి అని అన్నారు.. ప్రభుత్వాలు సామాజిక, ప్రజారోగ్యం, సంక్షేమం, మౌలిక వసతులకు నిధులు ఖర్చు చేయలేని పరిస్తితిని తెచ్చిపెడుతున్నాయని వారి అప్రధాన ఆరోపణ. వాటన్నింటినీ ప్రైవేట్‌కు అప్పగిస్తాయి. భారీగా పెట్టుబడులు పెట్టిన సంస్థలు తమ లాభాల వేటలో ప్రభుత్వ అండదండలతో ప్రజలను జలగల్లా పీలుస్తాయిన ఆందోళన చెందుతున్నారు. పీలుస్తాయి. పిపిపి విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముందుకు వెళుతోంది. రాష్ట్రానికి కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు టిడిపి కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తున్న సమయంలోనే, ప్రజల అవసరాలకు తగ్గట్టు వైద్య సేవలను విస్తృతం కావించడానికి ప్రభుత్వం వద్ద తగినన్ని ఆర్థిక వనరుల్లేవు. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్యం,

దంత వైద్యం, రేడియాలజీ సేవలు, కేన్సర్ డే కేర్ సెంటర్ల వంటి వాటికి పిపిపి పద్ధతిని వర్తింపజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని అంటున్నారు. న్యూక్లియర్ మెడిసిన్ సేవల కాంట్రాక్టును 5, 10 ఏళ్లకు ఇవ్వాలంది. చెల్లింపులకూ మార్గదర్శనం చేసింది. ఒక్కో స్కాన్ లెక్కన రెవెన్యూ షేరింగ్, లేదంటే నెల నెలా ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలంది. దీంతో ప్రభుత్వం ప్రజలకు కల్పించాల్సిన వైద్య సేవలు ప్రైవేట్ చేతిల్లోకి వెళతాయి. తొలుత కొంత వరకు ప్రభుత్వం చెల్లింపులు చేసి ఆపై చేతులెత్తేస్తుంది. రోగులందరికీ సేవలు అందవు. చివరికి పేదలు ప్రతి సర్వీస్‌కు ఛార్జీలు భరించాలి. ఇది కచ్చితంగా ప్రభుత్వం ప్రజారోగ్య బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుందని లెఫ్ట నేతలు వాదిస్తున్నారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజి ఉండాలని నీతి ఆయోగ్ పేర్కొనగా, ఆ మేరకు ఎ.పి.కి 17 మెడికల్ కాలేజీలు వస్తే, వాటిలో పదింటిని పూర్తిగా సర్కారీ కాకుండా పిపిపిలో నెలకొల్పుతోంది. అందుకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, యువత, విద్యార్థి, సామాజిక కార్యకర్తల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పిపిపి వలన వైద్య విద్య మరింత ఖరీదవుతుందని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం దెబ్బతింటాయని, పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారనే భయాలు అలముకున్నాయి. కళాశాలలకు అనుబంధంగా నడిచే ఆస్పత్రుల్లో వైద్య సేవలకు అధిక మొత్తంలో రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తారన్న ఆందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వమేమో పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని బుకాయిస్తోంది. కాలేజీలలో సీట్లను వేలం వేసి అమ్ముకునేందుకు అవకాశం ఇస్తున్నప్పుడు ఇది ప్రైవేటు కాకుండా ప్రభుత్వరంగం ఎలా అవుతుందో అర్థంకాదు. కేంద్రం ప్రతిపాదించిన పిపిపి ప్రాజెక్టులలో మనవే 30 శాతమని చెప్పడం రాష్ట్రంలో పాలక, ప్రధాన ప్రతిపక్షం కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను సంపూర్ణంగా బలపరుస్తున్నందున పిపిపి విధానాల అమలుకు రాష్ట్రం ప్రయోగశాలగా మారనుందని వామపక్ష పార్టీల ఆరోపణగా ఉంది.

# దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కడపబీ కడప జిల్లా, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు, గరుడ ధ్వజపటాన్ని ఆలయ ప్రదక్షిణగా తీసుకొచ్చారు. సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 10.00 గం.ల నుండి 10.30 గం.ల మధ్య తిరుచ్చి ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కాగా, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామి వారు విహరించనున్నారు. దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైనది. కృష్ణాచార్యులు ఇచ్చట శ్రీ వేంకటేశ్వరుని ప్రతిష్టించినట్లు ప్రతీతి. తిరుమల వరాహ క్షేత్రమైతే దేవుని కడప హనుమత్ క్షేత్రం. ఇక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వెనుక భాగమున ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది. శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు ప్రత్యక్షంగా సేవించి, స్వామివారిని కడప రాయుడని, వేంకటాద్రి కడప రాయుడని పేర్కొన్నారు. పూర్వం తిరుపతికి వెళ్లే యాత్రికులకు మార్గమిదే. దేవుని కడపలో వెలసియున్న శ్రీ స్వామివారి దర్శనాంతరమే తిరుమలేశుని దర్శించడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ ఆలయంలో రాజగోపురం, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ గోపురం ఒకే కాలంలో నిర్మించినట్లు శాసనం ద్వారా తెలుస్తోంది. స్వామివారి రథోత్సవం, రథసప్తమి రోజున కన్నుల పండవగా నిర్వహిస్తారు. రథసప్తమిరోజున భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిస్తారు. కాగా, జనవరి 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. జనవరి 28న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది.వాహన సేవలలో భాగంగా శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారు ఉదయం 09.00 గం.ల నుండి 10.00 గం.ల వరకు రాత్రి 08.00 గం.ల నుండి 09.00 గం.ల వరకు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వాహనసేవల ముందు కోలాటాలు, హరికథ, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ అడ్మిన్ డిసిపిగా టి. అన్నపూర్ణ

హైదరాబాద్: సైబరాబాద్ అడ్మిన్ డిసిపిగా టి. అన్నపూర్ణ, సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె సైబరాబాద్ సీపీ ఎం. రమేష్, ఐపీఎస్.,ను మర్యాదపూర్వకంగా కలిశారు. 2007 లో డైరెక్ట్ డీఎస్పీగా ఎంపికైన అన్నపూర్ణ, 2013లో కన్ఫర్డ్ ఐపీఎస్ అయ్యారు. ఇంతకుముందు ఆమె విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా, ఇన్‌చార్జ్ డీఐజీగా సేవలందించారు. వికారాబాద్ ఎస్పీగా, కరీంనగర్ అడిషనల్ ఎస్పీగా, పీటీసీ వరంగల్‌లో, మంగళగిరి-గుంటూరు డీఎస్పీగా, చిత్తూరు అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు.

# కేరళ కుంభమేళాకు శ్రీకారం

తిరువనంతపురం: కేరళలోని తిరునావాయలో నీలా నదీ తీరంలో మహా మాఘ మహోత్సవం ప్రారంభమైంది. దీన్ని కేరళ కుంభమేళాగా పిలుస్తుంటారు. ఆధ్యాత్మికత, సాంస్కృతిక కార్యక్రమాల సమ్మేళనంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ధర్మ ధ్వజాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. సుమారు 270 ఏళ్ల తర్వాత ఈ ఉత్సవాన్ని పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నట్లు సమాచారం. చివరి పూర్తిస్థాయి మాఘ మహోత్సవం 1755లో జరిగినట్లుగా రికార్డుల్లో ఉంది. ఫిబ్రవరి 3 వరకు ఈ ఉత్సవం కొనసాగనుంది.కేరళ, తమిళనాడుతోపాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి రోజూ దాదాపు 50 వేల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేరళ ఆర్టీసీ 100 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. దక్షిణ భారత జునా అఖాడా మహామండలేశ్వర్ స్వామి, ఆనందవనం భారతి, స్వామి అభినవ బాలానంద భైరవ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. కాశీ పండితుల ఆధ్వర్యంలో రోజూ సాయంత్రం నీలా హారతి నిర్వహించనున్నారు. పాండిత్య చర్చలు, కలరిపయట్టు, యోగా, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

# మరోసారి వార్తల్లో సత్యం కంప్యూటర్స్ స్కామ్

హైదరాబాద్: భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్‌లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.సత్యం కంప్యూటర్ స్కామ్‌లో జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జన్వాడ ల్యాండ్ కేసులో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు. జన్వాడ భూముల వ్యవహారంపై తనకు తెలిసిన విషయాలను కోర్టు ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ అభినవ్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తాను ఈ స్కామ్‌లో జరిగిన అసలు విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరింత సమగ్రంగా తీసుకెళ్లే అవకాశముందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అభినవ్ వాంగ్మూలం కొత్త ఆధారాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు తెలియని బినామీ లావాదేవీల వివరాలు, రాజకీయ, వ్యాపార సంబంధాల వంటి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆయనను సాక్షిగా అనుమతిస్తే, కేసు దిశ పూర్తిగా మారే అవకాశం ఉంది. జన్వాడ భూముల కేసును ఈడీ అధికారులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేస్తున్నారు. సత్యం రాజు(రామలింగ రాజు), నందిని రాజు, తేజ రాజుతో పాటు మొత్తం 213 మందికి నాంపల్లి ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల ద్వారా అక్రమ ఆస్తుల వివరాలు, భూముల కొనుగోలు విధానం, నిధులు తదితర అంశాలపై వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు



## పలువురు ప్రముఖులతో వరుస భేటీలు

## వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు

హైదరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు. తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం.

సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది. . ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న

సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బిఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు.

తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపూరి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు.

గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధజకారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.

# పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు



నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ప్రారంభించిన దామోదర

హైదరాబాద్: పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యూటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని... అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సామాన్యులకు కూడా అత్యాదునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతామని తెలిపారు.

త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

# ఆకట్టుకునేలా మేడారం శిలాఫలకాలు

గిరిజన సాంస్కృతిక వైభవం చాటేలా ఏర్పాటు

ములుగు: మేడారంలో సమ్మక్క-సారలమ్మ ఆలయ పునర్నిర్మాణం , అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో కనిపించే ఫ్రేమ్డ్ ప్లేట్లు లేదా ఎ÷-లాస్టిక్ బోర్డులలా కాకుండా,

ఇక్కడ ఆదివాసీల జీవన విధానం , వారి సంస్కృతి ఉట్టిపడేలా అత్యంత ప్రత్యేకంగా వీటిని రూపొందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ శిలాఫలకాలను ప్రారంభించారు. ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల శైలిని ప్రతిబింబించేలా, రాయిని సహజంగా ఉంచి దానిపైనే వివరాలను చెక్కడం ఈ శిలాఫలకాల ప్రధాన ప్రత్యేకత. ఈ శిలాఫలకాల చుట్టూ గిరిజన మహిళల రూపరేఖలు కలిగిన శిల్పాలను, అలాగే వారి సంప్రదాయంలో కీలకమైన డప్పు వాయిద్య కళాకారుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఆదివాసీల జీవన విధానంలో కొమ్ముబూరలు, డప్పు వాయిద్యాలు , గిరిజన నృత్యాలకు ఉన్న ప్రాముఖ్యతను ఈ శిల్పాలు చాటిచెబుతున్నాయి. కేవలం పనుల వివరాలకే పరిమితం కాకుండా, గుడి చరిత్రను , గిరిజన సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించేలా వీటిని తీర్చిదిద్దారు. అటవీ శాఖ అధికారులు, ఐఏఎస్ అధికారులు , దేవాదాయ శాఖకు సంబంధించిన ముఖ్య కార్యదర్శుల నుండి కింది స్థాయి అధికారుల వరకు, ఈ అభివృద్ధి పనుల్లో భాగస్వాములైన అందరి పేర్లు చిరకాలం నిలిచిపోయేలా గ్రానైట్ రాళ్లపై చెక్కించారు. మేడారానికి వచ్చే భక్తులకు గిరిజన సంస్కృతిని పరిచయం చేస్తూ, ఈ శిలాఫలకాలు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# డిజిపి స్థాయి అధికారి రాసలీలలు

బెంగళూరు: డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి రాసలీలలు బయటపడ్డాయి.

తన కార్యాలయంలో మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోల్లో కర్ణాటక సీనియర్ పోలీసు అధికారి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తోంది. డీజీపీ కార్యాలయంలోని సిబ్బంది ఈ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి వెళ్లడంతో ఘటనపై దర్యాప్తు చేసి, వివరణ ఇవ్వాలని సంబంధిత శాఖకు సూచించారు. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు నిజం కావని.. తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని సీనియర్ పోలీసు అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి నా పైఅధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఆరోపించారు. కాగా గతేడాది బంగారం అక్రమరవాణా కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యారావుకు రామచంద్రరావు సవతి తండ్రి. అప్పట్లో బంగారం అక్రమ రవాణా కేసులో ఆయన పేరు వాడుకునే విమానాశ్రయాల్లో రన్యారావు భద్రతా తనిఖీలను

తప్పించుకునేదని ఆరోపణలు వచ్చాయి.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీ బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# ఎసిబి కేసుల నమోదులో రికార్డు: చారుసిన్హా

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ గతేడాది పనితీరుపై ఏసీబీ డీజీ చారు సిన్హా సమీక్ష నిర్వహించారు. గత 14 ఏళ్లలో లేని విధంగా కేసుల నమోదు చేశామని వెల్లడించారు. 2025 చివరి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సిబ్బంది అప్రమత్తత, కృషిని అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ.. అవినీతిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం పొందేలా నైతిక విలువలతో పనిచేయాలని, కేసుల నాణ్యత.. సాక్ష్యాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. దర్యాప్తులో సాంకేతిక వినియోగం పెంచాలని డీజీ ఆదేశించారు.

# సి మిత్రకు భారీగా స్పందన

హైదరాబాద్: సైబర్ నేరాల బాధితులకు భరోసా కల్పించే దిశగా హైదరాబాద్ పోలీసులు మరో కీలక ముందడుగు వేశారు. బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే ఫిర్యాదు చేసేలా రూపొందించిన వినూత్న కార్యక్రమమే 'సీ-మిత్ర' ఈ కార్యక్రమం

జనవరి 9వ తేదీన సీ-మిత్ర కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ఇది అమల్లోకి వచ్చిన మొదటి 10 రోజుల్లోనే దాదాపు 1000 మంది సైబర్ బాధితులకు ఫోన్ కాల్స్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. రోజుకు సగటున 100 మంది బాధితులతో వర్చువల్‌గా పోలీసులు సంభాషిస్తున్నారని పేర్కొన్నారు. సీ-మిత్రలో ప్రత్యేకంగా నియమించిన వర్చువల్ పోలీస్ బృందం, సైబర్ బాధితులతో నేరుగా మాట్లాడుడుతున్నారని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. నేరం ఎలా జరిగిందో తెలుసుకోవడం, అవసరమైన వివరాలు సేకరించడం, ఫిర్యాదు ఎలా చేయాలో మార్గనిర్దేశర చేయడం వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు. దీంతో బాధితుల్లో భయం తగ్గి, పోలీసులపై నమ్మకం పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. సీ-మిత్ర కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే 200కి పైగా ఫిర్యాదు డ్రాఫ్టులు సిద్ధం చేశామని పోలీసులు వెల్లడించారు. బాధితుల సమాచారం ఆధారంగా ఆటోమేటిక్‌గా కంప్లైంట్ ముసాయిదా తయారు చేసినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్టులు బాధితులకు పంపించి, వారు సంతకం చేసిన తర్వాత తదుపరి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 100కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని పోలీసులు తెలిపారు. సైబర్ నేరాలపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారమని, ఇది సీ-మిత్ర కార్యక్రమం విజయానికి నిదర్శనంగా అధికారులు పేర్కొంటున్నారు. సీ-మిత్రలో మరో కీలక అంశం ఏమిటంటే.. బాధితులు 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే, వెంటనే సీ-మిత్ర బృందం స్పందిస్తోంది. ఎఫ్ఐఆర్ నమోదు అయిన తర్వాత, దాని కాపీని నేరుగా బాధితుల మొబైల్‌కు మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు. దీంతో పారదర్శకత పెరిగి, బాధితులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. డిజిటల్ సదుపాయాలు లేని బాధితుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బషీర్‌బాగ్ సైబర్

క్రైమ్ స్టేషన్‌లో సంతకం చేసిన ఫిర్యాదు పత్రాలను పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపే వెసులుబాటు కల్పించారు. సీ-మిత్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు 24 మంది సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. రెండు షిఫ్ట్‌ల్లోసేవలు అందిస్తున్నారు. బాధితుల కోసం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వర్చువల్ హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉంది.

# పెరుగు ఇలా వాడేయండి..!







భారతీయుల భోజనంలో పెరుగు కశ్చితంగా ఉండాల్సిందే. చాలామందికి ఎన్ని కూరలు ఉన్నా సరే చివరికి పెరుగుతోనే భోజనాన్ని ముగిస్తారు. పెరుగులో ప్రోబయోటిక్స్, మెగ్నీషియం, క్యాల్షియం, విటమిన్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ప్రతి రోజు పెరుగు తీసుకోవడం వల్ల మనం తీసుకున్న ఆహారం తేలికగా జీర్ణం అవ్వడమే కాకుండా మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ కూడా బలపడుతుంది. మన దేశంలో పెరుగును ఇంట్లోనే తయారు చేస్తారు. కొన్నిసార్లు పెరుగు ఎక్కువగా తోడేస్తే.. మిగిలిపోతుంది. కొంతమంది పెరుగు మిగిలితే.. వృథాగా పారేస్తూ ఉంటారు. మిగిలిన పెరుగును ఉపయోగకరంగా ఎలా వాడుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్మూతీస్.. మీరు క్రీమీ, హెల్తీ స్మూతీ తయారు చేసుకోవలనుకుంటే.. మిగిలిన పెరుగును ఉపయోగించండి. పెరుగులో తేనె, కొంచె ఐస్, చియా విత్తనాలు వేసుకుంటే.. టేస్టీ స్మూతీ తయారైపోతుంది.

మెరినేడ్‌లు.. చికెన్, మటన్, టోఫీ వంటివి మెరినేడ్‌ల కోసం పెరుగును బేస్‌గా ఉపయోగించవచ్చు. . పెరుగులో ఉండే ఆమ్లత్వం ప్రోటీన్‌ను మృదువుగా, రుచిగా మారుస్తుంది. మీ డిష్ ఇంకా టేస్టీగా మారుతుంది. సలాడ్ డ్రెస్సింగ్.. సాలడ్ డ్రెస్సింగ్‌కు మిగిలిపోయిన పెరుగును వాడొచ్చు. పెరుగులో హెర్బ్స్, నిమ్మరసం, వెల్లుల్లి, ఆలివ్ నూనె వేసి.. సలాడ్ డ్రెస్సింగ్‌గా వాడుకోవచ్చు. ఇది మీ సలాడ్‌కు మంచి రుచిని ఇస్తుంది. డిప్స్.. మిగిలిపోయిన పెరుగులో.. హెర్బ్స్, మసాలాలు, వేయించిన వెల్లుల్లి వేసి కలిపితే అద్భుతమైన డిప్‌గా తయారవుతుంది. ఇది కూరగాయలు, చిప్స్, పిటా బ్రెడ్‌లకు డిప్‌గా వాడొచ్చు. లస్సీ..పెరుగులో నీళ్లు, చక్కెర వేసి రుచికరమైన లస్సీగా తయారు చేయవచ్చు. బేకింగ్.. బేకింగ్ రెసిపీలలో పాలకు బదులుగా పెరుగు వాడొచ్చు. ఇది కేక్‌లు, మఫిన్, పాన్‌కేక్‌లు తయారు చేయడానికి పెరుగు వాడొచ్చు. పాప్సికల్స్.. పాప్సికల్ అచ్చులలో పెరుగును పోసి, పండ్లు వేసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఇది ఐస్‌క్రీమ్‌లో ఉంటుంది. రైతా.. మిగిలిన పెరుగుతో టేస్టీ.. టేస్టీ రైతా తయారు చేయవచ్చు. పెరుగులో.. కీరా, టమాటా, ఉల్లిపాయ ముక్కలు, మసాలా వేస్తే.. రిఫ్రెష్ ఇండియన్ రైతాగా తయారవుతాయి. దీన్ని బిర్యానీ, మసాలా కూర్లో కలిపి తినొచ్చు.

హెయిర్ ప్యాక్.. మిగిలిన పెరుగును హెయిర్ ప్యాక్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెరుగులో ఉండే పోషకాలు జుట్టుకు మంచి కండిషనర్‌గా పనిచేసి వెంట్రుకలకు బలాన్ని, మెరుపునూ ఇస్తాయి. అలాగే ఈ ప్యాక్స్ ఎండ, కాలుష్యాల నుంచి కూడా జుట్టును కాపాడడంలో సహాయపడతాయి.

ఫేస్ ప్యాక్.. ఫేస్ ప్యాక్‌లో పెరుగు యాడ్ చేసుకుంటే.. మీ సౌందర్యం రెట్టింపు అవుతుంది. పెరుగులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి 6, విటమిన్ బి 12,ఏ, డి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు చర్మానికి మేలు చేస్తాయి. పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మం నుంచి మృతకణాలను తొలగిస్తుంది, ముడతలు, వృద్ధాప్య ఛాయలను మాయం చేస్తుంది. లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంటుంది. ఇది ముఖానికి గ్లోను పెంచుతుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.





వర్షాకాలంలో పిల్లల్ని జబ్బుల బారిన పడకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో ముఖ్యంగా, వారికి ఊరికే జలుబు, దగ్గు వస్తుంది.

# పిల్లలకి జలుబు వస్తే తల్లులు కచ్చితంగా ఇలా చేయాల్సిందే..



అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పిల్లల్లో సమస్య చాలా వరకూ తగ్గుతుంది. మరి అవేంటో చూద్దాం. పిల్లలు పుట్టాక ఓ సంవత్సరం వరకూ వారిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఇక అది వర్షాకాలమైతే ఇక చెప్పాల్సిన అవసరం లేదు. జలుబు, దగ్గు అయితే, ఈ కాలంలో ఎక్కువగా వేధిస్తుంటాయి. ఈ టైమ్‌లో తల్లులు కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వీటి వల్ల సమస్య తగ్గుతుంది. పాలు.. పిల్లలకి జలుబు అయినప్పుడు పాలు ఇవ్వాలనుకుంటే పడుకోబెట్టకుండా కూర్చోని ఇవ్వడం మంచిది దీని వల్ల శ్లేష్మ ప్రవాహం పెరగకుండా ఉంటుంది. నాసికా రద్దీ తగ్గుతుంది. డీహైడ్రేషన్ కూడా తగ్గుతుంది. శ్లేష్మాన్ని తొలగించడం..పిల్లలు పుట్టినప్పట్నుంచీ ఆరు నెలల వరకు కేవలం ముక్కుద్వారే శ్వాస తీసుకుంటారకు. కాబట్టి, జలుబు అయినప్పుడు వారి ముక్కుని క్లీన్ చేయడం వల్ల ఈజీగా ఊపిరి పీల్చుకుంటారు. పిల్లలకి చన్నీరు తగలకుండా వేడి నీటితో స్నానం చేయడం, కఫం క్లీన్ చేయండి. వీలైతే ఆవిరిని పట్టే ప్రయత్నం చేయండి. ఇది ఎక్కువగా వేడిగా ఉండకూడదు. దీని వల్ల శ్లేష్మాన్ని కరిగించి గొంతుని రిలాక్స్ చేస్తుంది. రెస్ట్.. పిల్లల ఇమ్యూనిటీని పెంచడం చాలా ముఖ్యం. అందుకోసం హ్యాపీగా నిద్రపోయేలా చూడండి. దీని వల్ల వైరస్‌లు ఎక్కువగా సోకవు. ఇక పిల్లల్ని హత్తుకుని పడుకోవడం చాలా ముఖ్యం. స్నానం.. పిల్లలకి జలుబు, జ్వరం వచ్చినప్పుడు టెంపరేచర్ ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు వేడి నీటిలో గుడ్డని ముంచి బాడీని క్లీన్ చేయండి. దీని వల్ల ఇబ్బంది లేకుండా ఉంటుంది. డాక్టర్‌ని కలవడం.. పిల్లలకి 3 నెలల కంటే తక్కువగా ఉండి జ్వరం ఉంటే కచ్చితంగా డాక్టర్‌ని కలవాలి. మీకు జలుబు ఉండి శ్వాస తీసుకోవడం లో ఇబ్బందిగా ముందుగా డాక్టర్‌కి చెప్పాలి. దగ్గుగా ఉండి రోజుకి సమస్య పెరిగితే వెంటనే డాక్టర్స్ సలహా తీసుకోవాలి. హ్యూమిడిఫైయర్.. అదే విధంగా, రాత్రుళ్ళు వాతావరణం చల్లగా ఉంటుంది. ఇలాంటి టైమ్‌లో హ్యూమిడిఫై యర్ వాడండి. దీని వల్ల వాతవరణం పొడిగా మారు తుంది. దగ్గు, ముక్కు దిబ్బడ తగ్గుతుంది. ఇలాంటి టిప్స్ పాటించడం వల్ల జలుబు, దగ్గు చాలా వరకూ తగ్గుతాయి. కాబట్టి కచ్చితంగా ఎప్పటికప్పుడు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలి.



# మీ డైట్‌లో చేర్చుకుంటే..

ఈ ఆకులు మీ డైట్‌లో చేర్చుకుంటే.. బీపీ కంట్రోల్‌లో ఉంటుంది, బరువు కూడా తగ్గుతారు..!

చామదుంపను చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. ఈ దుంపతో పులుసు, వేపుడు, కూర చేసుకుని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. చామదుంపు టేస్ట్‌గా ఉండటమే కాదు.. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. చామాకులు కూడా చామదుంపకు ఏమాత్రం తీసిపోవని నిపుణులు అంటున్నారు. ఈ ఆకులలో విటమిన్లు ఎ, సి, బి- కాంప్లెక్స్, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, ఒమేగా-3- ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పెద్ద.. పెద్ద ఆకులలో బీటా కెరోటిన్, ఫ్లెవనాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. చామాకులతోనూ చాలా రకాల వంటలు తయారు చేయవచ్చు. చామాకు బడీలు, పొట్లాలు.. ఇలా రకరకాల చేస్తూ ఉంటారు. చామాకు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేద్దాం.

హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. హైపర్‌టెన్షన్ పేషెంట్స్ చామాకులు తింటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. హై బీపీ ఉన్నవారు తప్పనిసరిగా వారి డైట్‌లో చామాకులను చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.?

రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.. అనారోగ్యాలతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందడానికి రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా ఉండటం చాలా ముఖ్యం. చామాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి పోరాడుతుంది. చామాకు ఆహారంలో చేర్చుకుంటే.. అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. చామాకులలో పోషకాలు నిండి ఉంటాయి. వీటిలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఫైబర్, మెథియోనిన్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి.

కళ్లకు మంచిది.. చామాకుల్లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది, దృష్టిని మెరుగుపరుస్తుంది. మీ డైట్‌లో ఈ ఆకుల చేర్చుకుంటే.. మయోపియా, కంటిశుక్లం వంటి కంటి సమస్యలను నివారించవచ్చు.

బరువు తగ్గుతారు.. చామాకులు బరువు తగ్గడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చామాకులల్లో అధిక మొత్తంలో ప్రొటీన్, తక్కువ మొత్తంలో కొవ్వు ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఆహారంలో కచ్చితంగా ఈ ఆకులు చేర్చుకోండి. చామాకుల్లో కాల్షియం, పొటాషియం కూడా అధికంగా ఉంటాయి. కాల్షియం ఎముకలు, దంతాలను ధృఢంగా ఉంటుతుంది, పొటాషియం గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

ఎర్ర రక్తకణాల ఏర్పాటుకు సహాయపడుతుంది.. అనిమియాతో బాధపడే వ్యక్తులకు ఈ ఆకులు ఔషధంతో సమానం. చామాకుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది.







# వయసు ఎక్కువగా ఉన్న ఆడవారిని చేసుకుంటే...

కొంతమంది మగవారు తమకంటే పెద్ద వయసు ఉన్నవారిని పెళ్ళి చేసుకుంటున్నారు. ఇలాంటి సందర్భంలో కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో తెలుసుకోండి. ముందుకాలంలో పెళ్ళి అంటే కొన్ని విషయాలను ఎక్కువగా పట్టించుకునేవారు. అలాంటివాటిలో వయస్సు కూడా ఒకటి. నేటి కాలంలో అలాంటివాటినేం పట్టించుకోకుండా తమకంటే పెద్ద వయసు ఉన్న స్త్రీలను కూడా మ్యారేజ్ చేసుకోవడానికి ముందుకొస్తున్నారు యువకులు. అలాంటప్పుడు కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఒప్పుకోవడం.. ఏదైనా విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నప్పుడు కచ్చితంగా మీ ఫీమేల్ పార్టనర్ కచ్చితంగా ఒప్పుకోవాలి. ఇందులో అన్ని ఆమెకి నచ్చితేనే ఒప్పుకుంటుంది. అందుకే ఏదైనా నిర్ణయం తీసుకోవడంలో ఆమెని ఒప్పించి తీరాల్సిందే.

పేరెంట్స్.. ఇక వయసు పెద్ద అమ్మాయిని పెళ్ళి చేసుకోవడంలో మరో ఇబ్బంది ఏంటంటే.. పేరెంట్స్ ఒప్పుకోవడం కాస్తా కష్టం. వయసు పెద్దగా ఉన్నవారిని పెళ్ళి చేసుకోవడం వారికి అస్సలు ఇష్టం ఉండదు. కాబట్టి, ఈ విషయంలో ఇబ్బంది పడాల్సి వస్తుంది.

కంట్రోలింగ్.. మ్యారేజ్‌కి ముందు, తర్వాతైన మగవారు కాస్తా ఇండిపెండెంట్‌గా ఉండాలని కోరుకుంటారు. వారిని ఎవరు కంట్రోల్ చేయొద్దనుకుంటారు. అయితే,








వయసులో పెద్దవారిని మ్యారేజ్ చేసుకుంటే కాస్తా కంట్రోల్‌లో ఉండాల్సి ఉంటుంది. దీని వల్ల కాస్తా సమస్యలు వస్తాయనే చెప్పొచ్చు. పైచేయి.. వయస్సు పెద్దగా ఉన్న స్త్రీలను మ్యారేజ్ చేసుకున్నప్పుడు ఆడవారు కొద్దిగా పైచేయిగానే ఉంటారు. మగవారు మామూలు సందర్భాల్లో ఎక్కువగా అధికారం చెలాయిస్తే.. వయసు ఎక్కువగా ఉన్న స్త్రీలని మ్యారేజ్ చేసుకుంటే వారే పైచేయిగా ఉంటారు.

పెళ్ళి అంటే.. ప్రేమ అనేది కులం, మతం, వయస్సు, రంగు, డబ్బుని చూడదు. కానీ, వివాహంలో చాలా అడ్డంకులు ఉంటాయి. అందులో పైవన్నీ వాటితో వయస్సు అనే అంశం కూడా పోటీ పడుతుంది. నేటి కాలంలో వీటిని పట్టించుకోకుండా చాలా మంది తమకి నచ్చితే వయసులో పెద్దవారిని కూడా మ్యారేజ్ చేసుకుంటున్నారు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో చూద్దాం. చివరిగా.. ఇక్కడ ఓ విషయం చెప్పాలి. పైన చెప్పిన సమస్యలన్నీ రావడం నిజమే. కానీ, ఇద్దరి మధ్య అండర్‌స్టాండింగ్ ఉండాలి. ప్రేమకి ఏ తేడాలు లేవు అన్నట్లుగా.. ఒకరినొకరు అర్థం చేసుకుంటే పెళ్ళి బంధంలోనూ ఎలాంటి గొడవలు రావు. కాబట్టి, ఈ విషయాలన్నీ గుర్తుపెట్టుకోండి.

# తెల్లబడ్డ జుట్టు నల్లగా..!



ఈ మధ్య కాలం కొంతమందిలో వయస్సుతో సంబంధం లేకుండానే జుట్టు తెల్లబడుతోంది. జన్యులోపం, అధిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పోషకాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఎండలో ఎక్కువగా తిరగడం వంటి కారణాల వల్ల.. చిన్నవయస్సు లోనే జుట్టు నెరిసిపోతుంది. చిన్నపిల్లల్లోనూ జుట్టు తెల్లబడ‌టం మనం చూస్తున్నాం. ఆయుర్వేదం ప్రకారం, వాత, పిత్త, కఫ దోషాలు.. జుట్టు తెల్లగా మారడానికి కారణం అవుతాయి. చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటానికి.. ప్రజాక పిత్తదోషం ఓ కారణం.జుట్టులో మెలనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది, చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడుతోంది. కొంతమందికి జన్యుపరమైన కారణాల వల్ల కూడా.. చిన్నవయస్సు లోనే జుట్టు తెల్లగా మారుతుంది. రక్తహీనత, యూవీ కిరణాల ప్రభావానికి ఎక్కువసేపు గురికావడం, జుట్టుపై కఠినమైన రసాయనాలను ఉపయోగించడం వంటి కారణాల వల్ల.. చిన్నతనంలో జుట్టు నెరుస్తుంది. జుట్టు నల్లగా మారే చికిత్సలు నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే అవి దుష్ప్రభావాలు, ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. మీరు సురక్షిత మార్గం కోసం చూస్తుంటే.. కొన్ని సహజమైన చిట్కాలు సహాయపడతా యి. వీటిని పూర్తిగా నిరోధించలేం. కానీ, తెల్లజుట్టు పోతుంది. జుట్టు డ్యామేజ్ రివర్స్ అవుతుంది. రెండు టీస్పూన్ల నిమ్మరసం, బాదం నూనె 6 టీస్పూన్లు మిక్స్ చేసి.. జుట్టుకు అప్లై చేయాలి. దీన్ని స్కాల్ప్, హెయిర్ రూట్స్ మొత్తం అప్లై చేసి మీ వేళ్లతో మృదువుగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఉంచి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. తెల్లజుట్టు క్రమక్రమంగా మాయం అవుతుంది. ఒక కప్పు కొబ్బరి నూనెలో 1 కప్పు కరివేపాకు వేసి చిన్నమంట మీద నూనె రంగు మారే వరకూ మరిగించండి. తర్వాత ఇది చల్లారిన తర్వాత మాడుకు, జుట్టుకు అప్లై చేయండి, ఆ తర్వాత సున్నితంగా మాడును మసాజ్ చేయండి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. జుట్టు నెరవడం ఆలస్యం అవుతుంది. నిద్రపోయే ముందు జుట్టు తెల్లగా ఉన్న చోట దీనిని రాసుకోండి. రాత్రంతా ఉంచి ఉదయం గాఢత తక్కువున్న షాంపూతో శుభ్రం చేస్తే సరి.






ఉప్పుని వాడి అందాన్ని పెంచుకవచ్చు. దీనికోసం ఏదో చేయాల్సిన అవసరం లేదండి. మీరు ముఖం కడిగే నీటిలో కొద్దిగా ఉప్పు కలపండి. ఆ నీటితో ముఖాన్నీ కడిగితే చర్మానికి ఉన్న సమస్యలు తగ్గి చాలా అందంగా మారుతుంది. ఆ ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం.

చర్మ సమస్యలు దూరం.. కొంతమందికి చర్మం ఎక్కువగా పొడిబారడం వల్ల సొరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్యలు వస్తాయి. వీటి వల్ల అందం పాడవుతుంది. కాబట్టి, ఉప్పునీటితో చర్మాన్ని క్లీన్ చేసుకోండి. దీని వల్ల మచ్చలు తగ్గుతాయి. ఎందుకంటే, ఉప్పులో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి.

మొటిమలు.. ఉప్పునీటితో ముఖాన్ని క్లీన్ చేస్తే బ్యాక్టీరియా తగ్గుతుది. ఇది చర్మంపై ఉన్న హెూల్స్‌ని తగ్గించుకోవచ్చు. దీని వల్ల చర్మ రంధ్రాల్లో పేరుకుపోయిన సెబమ్, నూనెలని గ్రహిస్తుంది. ఇది చర్మాన్ని డీటాక్సిఫై చేసి చర్మంలోని మలినాలను తగ్గించి మొటిమలని దూరం చేస్తుంది. ఇది మీ చర్మాన్ని క్లియర్‌గా మెరిసేలా చేస్తుంది.

స్కిన్ డీటాక్స్.. ఉప్పుని వాడడం వల్ల చర్మ రంధ్రాలు

# చర్మంపై మొటిమలు,రంధ్రాలు తగ్గుతాయి...





చొచ్చుకుని పోయి చర్మాన్ని దెబ్బతినకుండా బాగు చేస్తుంది. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. పునరుజ్జీవనం కోసం.. సెన్సిటీవ్ స్కిన్ ఉన్నవారు కూడా మీ స్కిన్ రోటీన్‌లో ఉప్పుని వాడొచ్చు. దీని వల్ల చర్మ కణాలు పునరుజ్జీవింపజేస్తుంది. చర్మాన్ని కూడా మృదువుగా చేస్తుంది. ఎక్స్‌ఫోలియేషన్.. ఉప్పు చర్మంపై చక్కని ఎక్స్‌ఫోలియేటర్‌గ పనిచేస్తుంది. దీనిని స్క్రబ్‌లా వాడడం వల్ల చనిపోయిన చర్మ కణాలను ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. చర్మాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. ఓవర్ లాక్స్ చర్మాన్ని టైట్ చేస్తుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఫేషియల్ టోనర్.. ఉప్పు నీటిని షేషియల్ టోనర్‌గా వాడొచ్చు. ఇలా వాడితే చర్మంపై ఉన్న రంధ్రాలు తగ్గుతాయి. చర్మ రంధ్రాలలోని ఆయిల్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో ఉప్పు నీటికి ఉంది. ఈ నీటితో ముఖాన్ని కడిగితే చాలా మంచిది. ముఖ్యంగా మేకప్ వేసుకునే ముందు ఈ నీటితో క్లీన్ చేసుకోవడం మంచిది. ప్యాక్ కోసం.. ఉప్పుని వాడి ఫేస్ ప్యాక్ కూడా వేసుకోవచ్చు. ఇందుకోసం ఎప్సమ్ సాల్ట్‌ని చర్మ సమస్యలని తగ్గించి చర్మాన్ని ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా మీరు ఎప్సమ్ సాల్ట్‌ని మీరు వేసుకునే ప్యాక్స్‌లో కలిపి వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ మెరుస్తుంది.

# రూ.42 వేల కోట్లపై కీలక అప్డేట్..

## బ్యాంకుల్లో మూలుగుతోన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది



బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఏకంగా రూ.42 వేల కోట్లకుపైగా ఉన్నాయి. వీటిని సంబంధించిన కీలక అప్డేట్ ఇచ్చింది ఆర్‌బీఐ. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను అందించేందుకు ఏర్పాటు చేసిన పోర్టల్ పరిధిలోకి 30 బ్యాంకులు వచ్చినట్లు తెలిపింది. ఇకపై ఈజీగా తమకు సంబంధించిన డిపాజిట్లను తనిఖీ చేసుకోవచ్చు.

బ్యాంకుల్లో మూలుగుతోన్న రూ.42 వేల కోట్లకుపైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్గమ్ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా అకౌంట్ల వివరాలను తనిఖీ చేసుకునేందుకు 30 బ్యాంకులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అంటే ఈ ఉద్గమ్ పోర్టల్ లోకి 30 బ్యాంకులు చేరినట్లు వెల్లడించింది. అలాగే మిగిలిన బ్యాంకులు సైతం త్వరలోనే ఉద్గమ్ పోర్టల్ పరిధిలోకి వస్తాయని, ఆ ప్రాసెస్ కొనసాగుతు న్నట్లు తెలిపింది. ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గమ్ ని తీసుకొచ్చిన సంగతి తెలిసింది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా ఖాతాలు అనేవి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవార్నెస్‌లో భాగం. మీకు సంబంధించిన అకౌంట్లు, డిపాజిట్లు ఏమైనా ఉంటే మీరు ఉద్గమ్ పోర్టలో రిజిస్టర్ అయి తనిఖీ చేయవచ్చు. ఏవైనా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని మీరు క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంటుంది. 'మార్చి 4, 2024 నాటికి మొత్తం 30 బ్యాంకులు ఉద్గమ్ పోర్టల్ లోకి వచ్చాయి. ఆర్‌బీఐ డీఈఏ ఫండ్ లోని ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల మొత్తంలో ఈ బ్యాంకుల్లోనే 90 శాతంగా ఉన్నాయి.' అని తెలిపింది సెంట్రల్ బ్యాంక్. ఈ మేరకు ఉద్గమ్ పోర్టల్‌లో తరుచూ అడిగే ప్రశ్నలకు సమాధానాలు అందించింది. ఉద్గమ్ పోర్టల్‌లో తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలు తెలుసుకోవాలంటే ముందుగా యూజర్లు తమ పేరు, మొబైల్ నంబర్ సాయంతో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ పోర్టల్ కేవలం వివిధ బ్యాంకుల్లోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అలాగే వివిధ బ్యాంకులకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రాసెస్ సంబంధించి సమాచారం మాత్రమే అందిస్తుంది. అంటే ఈ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం లేదు. మీరు సదరు బ్యాంకుకు వెళ్లి క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది.

మరోవైపు.. 2023, మార్చి 31 నాటికి దేశంలోని వివిధ బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్ల విలువ రూ.42,270 కోట్లకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన చూసుకుంటే ఈ డిపాజిట్లు 28 శాతం పెరిగాయి. 2021-22 ఆర్థిక ఏడాదిలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.32,934 కోట్లు ఉండేవి. 2022-23 ఏడాదిలో ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్దే రూ.36,185 కోట్లు ఉండగా.. ప్రైవేట్ బ్యాంకుల్లో రూ.6,087 కోట్లు ఉన్నాయి. సాధారణంగా 10 ఏళ్లు లేదా అంత కంటే ఎక్కువ కాలం పాటు క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకుకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ నిధికి బదిలీ చేస్తాయి.

# అక్కడ సీక్రెట్ బంకర్ నిర్మించుకుంటున్న మార్క్ జుకర్‌బర్గ్..



ప్రపంచంలోనే అత్యంత కుబేరుల్లో ఒకరైన మెటా సీఈఓ మార్క్ జుకర్‌బెర్గ్.. హవాయి దీవుల్లో పెద్ద మొత్తంలో భూమి కొనుగోలు చేశారట. అక్కడే ఒక విలాసవంతమైన ఎస్టేట్ నిర్మించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఏకంగా 260 మిలియన్ డాలర్లు ఖర్చు పెడుతున్నట్లు సమాచారం.

ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఫౌండర్ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పుడు ప్రపంచంలోని కుబేరుల్లో టాప్-10లో ఉటారు. ఈయన ఇప్పుడు హవాయి ద్వీపాల్లోని కవాయిలో కొంత భూమి కొనుగోలు చేసేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. అక్కడే ఇప్పుడు విలాసవంత ఎస్టేట్‌ను నిర్మించుకుంటున్నట్లు సమాచారం. దీంట్లోనే ఒక రహస్య బంకర్ ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఇప్పటికే అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. హవాయి ద్వీపాల్లోని కవాయి ప్రాంతంలో దాదాపు 1400 ఎకరాల భూమిని మార్క్ జుకర్‌బర్గ్ కొనుగోలు చేశారట. దీంట్లో ఏకంగా 5 వేల చదరపు అడుగుల్లో బంకర్ నిర్మిస్తున్నారు. బంకర్‌లోనే విద్యుత్, ఆహారం వంటి సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు మార్క్. దీని కోసం 260 మిలియన్ డాలర్ల వరకు ఖర్చు పెడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ. 2 వేల కోట్లకుపైనే ఉంటుందంట. అయితే దీనిపై ఇప్పటివరకు మార్క్ జుకర్‌బర్గ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్ట్ విషయాలు ఎక్కడా బయటికి రాకుండా జుకర్‌బర్గ్ జాగ్రత్త పడుతున్నట్లుగా తెలిసింది. దీనికి సంబంధించిన వివరాల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన చాలా మంది సహచరుల్ని ప్రాజెక్ట్ నుంచి తప్పించినట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు చెప్పారట. ఆ ప్రాజెక్ట్ వివరాల్ని బయటకు వెల్లడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించగా.. అక్కడ ఫొటోలు తీసుకునేందుకు కూడా కార్మికులు భయపడుతున్నారట. కవాయి దీవుల జనాభా దాదాపు 73 వేలుగా ఉంది. స్వర్గాన్ని తలపించే ఈ ప్రాంతాన్ని ది గార్డెన్ ఐల్‌గా చెబుతుంటారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులకు ఈ ప్రాంతం వేదికగా నిలుస్తుంటుంది. పైరేట్స్ ఆఫ్ ది కరేబియన్, జురాసిక్ పార్క్ వంటి చాలా హాలీవుడ్ సినిమాల్ని ఇక్కడే తీశారు. 2014 ఆగస్టులోనే జుకర్‌బర్గ్ ఈ ప్రాంతంలో భూమి కొనుగోలు చేసినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. 2016 క్రిస్మస్ హాలిడే నేపథ్యంలో కవాయి దీవుల్లో మార్క్ పర్యటించి.. కుటుంబంతో కలిసి దిగిన కొన్ని ఫొటోల్ని కూడా పోస్ట్ చేసినట్లు మీడియా కథనాల్లో వచ్చాయి.

# వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్..




మీకు బ్యాంకులో ఏదైనా పని ఉందా? అయితే వీకెండ్ వరకు ఆగకండి. ముందే చూస్కుంటే బెటర్. ఎందుకంటే వరుసగా రెండు వారాంతాలు బ్యాంకులకు వరుసగా 3 రోజుల చొప్పున సెలవులు వస్తున్నాయి. ఇప్పుడు మార్చి 8 నుంచి 10 వరకు బ్యాంకులకు సెలవు ఉంది. ఈ నెలలో మొత్తం వేర్వేరు ప్రాంతాల్ని బట్టి 14 రోజులు బ్యాంకులకు హాలిడే ఉంది.

బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్. వరుసగా 3 రోజులు బ్యాంకులకు సెలవు ఉంది. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న (శుక్రవారం) బ్యాంక్ హాలిడేగా నిర్ణయించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. దేశంలో చాలా ప్రాంతాల్లో ఈ రోజున సెలవు ఉంది. మార్చి నెలకు సంబంధించి ఆర్‌బీఐ క్యాలెండర్ ప్రకారం మొత్తం 14 రోజులు బ్యాంక్ సెలవులు ఉన్నాయి. వీటిల్లో రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు కూడా ఉండటం గమనించొచ్చు. అయితే ఇక్కడ విశేషం ఏంటంటే.. రెండు లాంగ్ హాలిడే వీకెండ్స్ ఉన్నాయి. అంటే 3 రోజుల చొప్పున రెండుసార్లు సెలవులు ఉన్నాయి. ఇప్పుడు మార్చి 8న మహాశివరాత్రి సెలవు కాగా.. మార్చి 9న రెండో శనివారం, మార్చి 10న ఆదివారం ఉంది. అంటే ఈ 3 రోజుల పాటు బ్యాంకులకు హాలిడే ఉండటంతో ఏదైనా పని చూసుకోవాలంటే ఈ రెండు రోజుల్లోనే చూసుకోవడం బెటర్. ఉద్యోగాలు చేసే వారికి సెలవులు దొరకడం కష్టం. అందుకే బ్యాంకులో ఏదైనా పని ఉంటే దానికి తగ్గట్లుగా షెడ్యూల్ చేసుకొని వెళ్లాల్సి ఉంటుంది. తీరా అక్కడికి వెళ్లాక బ్యాంక్ క్లోజ్ ఉంటే సమయం వృథా అవుతుంది. పని ఆలస్యం అవుతుంది. అందుకే బ్యాంకులు ఎప్పుడెప్పుడు పనిచేస్తున్నాయి.. హాలిడేస్ ఎప్పుడు ఉన్నాయి అనేది ముందుగానే తెలుసుకోవాలి.

మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, చండీగఢ్, ఉత్తరాఖండ్, జమ్మూ- శ్రీనగర్, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝూర?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు హాలిడే ఉంది. తర్వాత మళ్లీ మార్చి 25న బ్యాంకులకు హెూలీ సందర్భంగా పలు రాష్ట్రాల్లో సెలవు ఉండగా.. అంతకుముందు రెండు రోజులు అంటే మార్చి 23న నాలుగో శనివారం, మార్చి 24న ఆదివారం హాలిడే ఉంది. ఇక్కడ కూడా లాంగ్ హాలిడే వీకెండ్ వచ్చిందన్నమాట. బ్యాంకులకు సెలవుల్ని ఆర్బీఐ జాతీయ సెలవులు, ప్రాంతీయ సెలవులు, రెండో నాలుగో శనివారాలు, ఆదివారాలు ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తుంటుంది.

# ట్యాక్స్ పేయర్స్‌కి గుడ్‌న్యూస్..

పెండింగ్ రిఫండ్స్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. పెండింగ్ రిటర్న్ప ప్రాసెసింగ్ పూర్తి చేసి రిఫండ్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. అందుకు డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది. అర్హులైన వారికి ఇ-మెయిల్స్ పంపిస్తోంది. మరి మీకు వస్తుందమే చెక్ చేసుకోండి. పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త. ఆర్థిక ఏడాది 2020-21 (అసెస్మెంట్ ఇయర్ 2021-22)కు సంబంధించిన ఆదాయపు పన్ను రిఫండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి తీపికబురు అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. ఈ మేరకు మార్చి 1,2024 రోజునే ఆదేశాలు జారీ చేసింది సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్. పెండింగ్ రిఫండ్స్ కోసం చూస్తున్న ట్యాక్స్ పేయర్స్ కి ఆదాయపు ట్యాక్స్ రిఫండ్ ఏప్రిల్ 30, 2024 నాటికి అందజేయనున్నట్లు వెల్లడించింది. ఎవరైతే చాలా రోజులుగా ఆయా పెండింగ్ రిఫండ్ కోసం చూస్తున్నారో వారికి మెయిల్స్ పంపిస్తోంది ఐటీశాఖ. వారు తమ స్టేటస్ తెలుసుకునేందుకు ఇమెయిల్స్ చెక్ చేసుకోవచ్చని తెలిపింది. అలాగే ఏదైనా రిఫండ్ చెల్లించే అవకాశం ఉన్న వారికి సమాచార నోటీసులు పంపించే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు ఇ-మెయిల్స్ చెక్ చేసుకుంటూ ఉండాలని తెలిపింది. సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ఐటీఆర్స్ ని నిర్ణీత సమయంలోపు ప్రాసింగ్ చేసిన తర్వాత వాటికి సంబంధించి ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 143(1) ప్రకారం ట్యాక్స్ పేయర్స్‌కి సమాచార నోటీసులు జారీ చేస్తారు. ఇలాంటి సమాచార నోటీసులు అందినట్లయితే వారి ఐటీఆర్ విజయవంతంగా ప్రాసెసింగ్ పూర్తయిందని అర్థం. ఏదైనా రిఫండ్ అమౌంట్ రావాల్సి ఉంటే అది బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. అయితే, చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఆర్థిక ఏడాది 2020-21కి సంబంధించిన ఐటీ రిటర్న్ ప్రాసెసింగ్ కోసం వేచి చూస్తున్నారు. ఆ ఆర్థిక ఏడాదికి సంబంధించిన ఐటీఆర్ ప్రాసెసింగ్ లో జాప్యం జరిగిన వాటికి ఇప్పుడు మోక్షం లక్షించనుంది. సాంకేతిక సమస్యలు, ఇతర కారణాల వల్ల అసెస్మెంట్ ఇయర్ 2021-22కి సంబంధించిన కొన్ని ఐటీ రిటర్న్ ని ప్రాసెసింగ్ చేయలేదని గతంలోనే ఐటీ శాఖ తెలిపింది. సెక్షన్ 143 (1)లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వాటి ప్రాసెసింగ్ నిలిపివేసినట్లు తెలిపింది. దీని కారణంగా సరైన సమయానికి ఐటీ రిటర్న్ దాఖలు చేసిన వారికి సైతం రిఫండ్స్ అందలేదు. అయితే, ఇప్పుడు వాటి ప్రాసెసింగ్ కి డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది ఐటీ శాఖ. ఏప్రిల్ 30 లోపు ప్రాసెస్ పూర్తి చేయనున్నట్లు మార్చి 1, 2024 రోజున ప్రకటన చేసింది.

# మరోసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తలపడనున్న జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్



అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్. బైడెన్ కంటే ముందు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే గత అమెరికా ఎన్నికల్లో బైడెన్, ట్రంప్ తలపడగా.. ట్రంప్‌పై బైడెన్ విజయం సాధించి అమెరికా అధ్యక్షుడు అయ్యారు. అయితే వచ్చే ఎన్నికల్లో కూడా బైడెన్, ట్రంప్ మరోసారి ప్రత్యర్థులుగా పోటీ చేసేందుకు సిద్ధం అయ్యారు. ఇప్పటికే జరుగుతున్న రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో దూసుకుపోతున్న డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ముందువరుసలో ఉన్నారు. మరోవైపు.. డెమోక్రటిక్ పార్టీ తరఫున మరోసారి జో బైడెన్ బరిలోకి దిగేందుకు సిద్ధం అవుతున్నారు. అమెరికాలో మరికొన్ని రోజుల్లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ముందున్నారు. మంగళవారం ఒకేసారి 16 రాష్ట్రాల్లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో మరింత ముందుకు దూసుకెళ్లిన డొనాల్డ్ ట్రంప్.. అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఇక డెమోక్రటికన్న తరఫున మరోసారి జో బైడెన్.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఇది తేలాలంటే డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 12 వ తేదీ వరకు వేచి ఉండాల్సింది. అటు జో బైడెన్ ఈ నెల 19 వ తేదీ వరకు ఆగాల్సిందే. అప్పటికి అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఎవరో తేలిపోనుంది.

అయితే 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల లాగానే ఈసారి కూడా మళ్లీ డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్.. రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం జరిగిన ప్రైమరీ ఎన్నికలతో ఇది మరింత స్పష్టం అయింది. అయితే ఇందులో ఎవరు విజయం సాధించినా.. ఆయా పార్టీల ప్రధాన అభ్యర్థులకు సంఖ్యాబలం దృష్ట్యా ఇవి ఎంతో కీలకంగా మారనున్నాయి. అధ్యక్ష పదవికి అభ్యర్థులకు మద్దతు తెలపడంతోపాటు ఉత్తర కరోలినా, కాలిఫోర్నియా వంటి ప్రాంతాల్లో ఎవరిని గవర్నర్లుగా నియమించాలి అనేది కూడా ఈ ఫలితాలే నిర్ణయించనున్నాయి. అయితే జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్ మరోసారి 2024 ఎన్నికల్లో తుది పోటీదారులుగా ఉండటం అమెరికా ఓటర్లకు నచ్చడం లేదని తెలుస్తోంది. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అదే నిజం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బైడెన్, ట్రంప్‌ల గురించి ఏపీ-ఎన్‌వోఆర్‌సీ ప్రజా వ్యవహారాల పరిశోధన కేంద్రం నిర్వహించిన ఓ సర్వేలో సంచలన విషయాలు వెల్లడి అయ్యాయి. వీరిద్దరిలో ఎవరికీ తగినంత మానసిక దృఢత్వం లేదని అమెరికా ప్రజల్లో ఎక్కువమంది భావిస్తున్నట్లు ఈ సర్వేలో బయటపడింది.

రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం జరిగిన ప్రైమరీ ఎన్నికలతో ఇది మరింత స్పష్టం అయింది. అయితే ఇందులో ఎవరు విజయం సాధించినా.. ఆయా పార్టీల ప్రధాన అభ్యర్థులకు సంఖ్యాబలం దృష్ట్యా ఇవి ఎంతో కీలకంగా మారనున్నాయి.

మరోవైపు.. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ గురువారం అమెరికా ప్రజలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రభావం చూపే కీలక రాష్ట్రాలైన పెన్సిల్వేనియా, జార్జియాల్లో నిర్వహించనున్న ఎన్నికల ప్రచారంలో బైడెన్ పాల్గొనున్నారు. అమెరికాలో రికార్డు స్థాయిలో ఉద్యోగాల కల్పన, జీతాల పెంపు, డ్రగ్స్ వినియోగం తగ్గేలా చూడడం వంటి వాటిని తన విజయాలుగా అమెరికా ప్రజలకు జో బైడెన్ వివరించనున్నారు. ఇక రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న డొనాల్డ్ ట్రంప్.. అమెరికా ఫస్ట్ నినాదాన్ని అందుకున్నారు. అమెరికాను మళ్లీ గొప్పదేశంగా చేద్దాం అనే నినాదంతోనే ఈసారి కూడా ట్రంప్ వినిపించనున్నారు. అయితే ట్రంప్ చేస్తున్న ప్రచారానికి బదులుగా బైడెన్ ప్రచారం ఉంటుందని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. మరోవైపు.. ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ తరఫున అప్రతిహత విజయాలతో దూసుకెళ్తూ.. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం ముందు వరుసలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే 12 మందికిపైగా పైగా ప్రధాన పోటీదారులను ఓడించి విజయానికి మరింత దగ్గరయ్యారు. ఇక రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న నిక్కీ హేలీ ఒక్కరే మిగిలారు. నార్త్ కరోలినా రిపబ్లికన్ కాకస్‌లలో జరిగిన ఎన్నికల్లోనూ ట్రంప్ గెలుపొందారు.

# 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో పప్పు.. రెస్టారెంట్‌లో సరికొత్త వంటకం

బంగారం ఎక్కువగా ఉన్న వారిని సాధారణంగా ఏం అంటారు. అంత బంగారం ఎందుకు దాన్ని ఏమైనా తింటారా అని సరదాగా ఆటపట్టిస్తూ ఉంటారు. అయితే ఇది ఇప్పటివరకు కేవలం సామెతగానే ఉన్నా.. ఒక రెస్టారెంట్ మాత్రం సీరియస్‌గా తీసుకుంది. ఏకంగా బంగారంతో కర్రీలు ట్రై చేసింది. బంగారంతో దాల్ కర్రీ వండి ప్రస్తుతం సంచలనం సృష్టించింది. ఇంతకీ ఈ గోల్డెన్ దాల్ కర్రీ ఎలా ఉంటుంది. దాన్ని ఎలా తయారు చేస్తారు. ఆ కర్రీని ఎవరు తయారు చేశారు అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రెస్టారెంట్లలో చెఫ్‌లు రోజు రోజుకూ రకరకాల వంటకాలు తయారు చేస్తూ ఉంటారు. ఆ వంటకాలను స్పెషల్ డిష్‌లుగా ప్రచారం చేస్తే.. వాటిని తినడానికి జనం ఎగబడిపోతూ ఉంటారు. తాజాగా 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో చేసిన దాల్ ఫ్రై తయారీకి సంబంధఇంచిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. బంగారంతో పప్పు కర్రీని వండడం చూసి నెటిజన్లు అవాక్కవుతున్నారు. దీనికి దాల్ కష్కన్ అని పేరు పెట్టారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెఫ్ రణ్ వీర్ బ్రార్.. ఈ దాల్ కష్కన్‌ను తయారు చేశారు. అయితే ఇలాంటి వంటకాలతో ఏంటి ఉపయోగం అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ దాల్ కష్కన్‌కు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో 'స్ట్రీట్ ఫుడ్ రిసిప్' అనే అకౌంట్ నుంచి పోస్ట్ చేశారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెఫ్ రణ్‌వీర్ బ్రార్ తయారు చేశారని.. దానికి 24 క్యారెట్ గోల్డెన్ తడ్కే వాలీ దాల్ అని క్యాప్షన్ కూడా ఇచ్చారు. ఇక ఈ దాల్ కష్కన్ ధర 58 దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1300 ఉంటుందని తెలిపారు. ఇక ఈ దాల్ కష్కన్



తయారీలో నూనెను వాడలేదు. ఆ స్థానంలో బంగారం పూతను ఉపయోగించారు. అయితే ఈ దాల్ కష్న్ల తయారీకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారుతుండటంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బంగారంతో తయారు చేసిన దాల్ కర్రీ శరీరంలో ఎలా వెళ్తుందని.. ప్రశ్నిస్తున్నారు. ఇక మరికొందరు నెటిజన్లు.. ఈ దాల్ కర్రీని తినాలా లేక భద్రంగా దాచుకోవాలా అని అడుగుతున్నారు. వెల్‌కమ్ టు హెవీ మెటల్ పాయిజన్ అంటూ మరొకరు కామెంట్ చేశారు. రేడియం కా తడ్కా ప్రయత్నించండి అని మరొకరు ట్వీట్ చేశారు. ప్రజలు రోజు రోజుకూ పిచ్చివాళ్లు అయిపోతున్నారన మరో నెటిజన్ ఫైర్ అయ్యాడు. ఇక దుబాయ్‌లో ఆహార పదార్థాల్లో బంగారాన్ని కలిపి వండడం చాలా సర్వసాధారణం. ఐస్‌క్రీమ్‌ల నుంచి చాక్లెట్ల వరకు.. అన్ని రకాల ఆహార పదార్థాల్లో బంగారం పొడిలా చేసి ఉపయోగిస్తారు. హార్డ్ రాక్ కేఫ్‌లో బంగారు బర్గర్‌లను తయారు చేస్తారు. ఆ కేఫ్‌లో స్టీక్ ప్యాటీ అనే బర్గర్‌ను 24 క్యారెట్ల బంగారంతో తయారు చేస్తారు. ఇక స్కూపీ అనే మరో రెస్టారెంట్‌లో బంగారంతో తయారు చేసిన బ్లాక్ చార్‌కోల్ ఐస్‌క్రీమ్ దొరుకుతుంది. ఈ ఐస్‌క్రీమ్ ధర 3 వేల దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో అక్షరాలా రూ.67715 ఉంటుంది. ఇక సాల్ట్ ఎడ్డార్ రెస్టారెంట్‌లో బంగారు ట్రే, బంగారు స్పూన్, గోల్డెన్ బోన్ చైనా కప్‌పై 24 క్యారెట్ల బంగారంతో కాఫీ తయారు చేస్తారు.

# విమానం వదిలేసి డెలివరీ చేసిన పైలట్.. చివరికి ఏం జరిగిందంటే?

విమానంలో ప్రయాణించే ప్రయాణికులకు.. ప్రయాణం మధ్యలో అస్వస్థత, అనారోగ్యం రావడం జరుగుతూనే ఉంటాయి. అలాంటి సమయంలో విమానంలో ఉండే సిబ్బంది వారికి చికిత్స అందిస్తూ ఉంటారు. ఇంకా ఏవైనా పెద్ద ఆరోగ్య సమస్యలు ఎదురైతే అత్యవసర ల్యాండింగ్ చేసి వారిని హాస్పిటల్‌కు తరలిస్తారు. కానీ తాజాగా ఓ విమానంలో ప్రయాణిస్తున్న గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో పైలట్ వచ్చి డెలివరీ చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇంతకీ ఈ సంఘటన ఎక్కడ జరిగింది. డెలివరీ తర్వాత ఆ తల్లీబిడ్డలు ఎలా ఉన్నారు. అసలు ఆ పైలట్ డెలివరీ ఎలా చేశారు. విమానం గాల్లో ఉండగా అనారోగ్య సమస్యలు తలెత్తడం, హెల్త్ ఎమర్జెన్సీ రావడం మనం ఇప్పటివరకు ఎన్నోసార్లు చూశాం. అలాంటి సమయంలో ఆ విమానంలో ఉన్న ప్రయాణికుల్లో ఎవరైనా డాక్టర్లు ఉంటే ప్రథమ చికిత్స చేసి వారి ప్రాణాలు కాపాడిన సంఘటనలు చాలానే ఉన్నాయి. డాక్టర్లు ఎవరూ లేకపోతే ఆ విమానాన్ని దగ్గర్లో ఉన్న ఎయిర్‌పోర్టుల్లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసి.. వారిని హుటాహుటిన ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తూ ఉంటారు. అయితే తాజాగా విమానంలో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలికి ఆ విమానం గాల్లో ఉండగా.. పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో ఆ విమానాన్ని నడుపుతున్న పైలట్ రంగంలోకి దిగాడు. ఆ మహిళకు ప్రసవం చేసి బిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అంతా ఆ పైలట్ చేసిన పనికి ప్రశంసల జల్లు కురిపించారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు విమానంలోనే ఓ పైలట్ సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసి.. తల్లీబిడ్డలను కాపాడాడు. తైవాన్ నుంచి బ్యాంకాక్‌కు బయల్దేరిన వీట్‌జెట్‌కు చెందిన ఒక విమానంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ విమానం గాల్లోకి ఎగిరిన కొద్ది సేపటికి అందులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణీకి నొప్పులు ప్రారంభం అయ్యాయి. ఆ తర్వాత ఆ పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో బాత్‌రూంకు వెళ్లింది. అయితే ఆమె పరిస్థితిని చూసిన విమాన సిబ్బంది.. విషయాన్ని ఆ విమానం పైలట్ అయిన జాకరిన్‌కు తెలిపారు. అయితే ఆ విమానం ల్యాండింగ్ కావడానికి సమయం ఉండటం, ఆ విమానంలో ఎవరూ డాక్టర్లు అందుబాటు లో ఉండకపోవడంతో వెంటనే ఆ విమానం నడిపే బాధ్యతను జాకరిన్ తన కో-పైలట్‌కు అప్పగించాడు. వెంటనే తనకు తెలిసిన డాక్టర్లకు ఫోన్ చేసిన జాకరిన్.. గర్భిణీ పరిస్థితిని వారికి వివరించాడు. ఈ క్రమంలోనే వారు ఇచ్చిన సూచనలతో ఈ మహిళకు ప్రసవం చేయడం ప్రారంభించాడు. ఆ డాక్టర్లు చెప్పిన సూచనలు, విమా నంలో ఉన్న ఇతర ప్రయాణికుల సహాయంతో ఆ మహిళకు విజయవంతంగా ప్రసవం చేసి.. మగబిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ఉన్న ప్రయాణికులు అంతా జాకరిన్ చూపించిన సమయ స్ఫూర్తికి ప్రశంసలు కురిపించారు. ఇక విమానం బ్యాంకాక్‌కు చేరుకోగానే.. ఆ తల్లీబిడ్డను ఆస్పత్రికి తరలిం చి తర్వాతి చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరూ సురక్షితంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. ఇక ఆ విమానం గాల్లో ఉండగా.. జన్మించిన మగ శిశువుకు 'స్కై బేబీ' అని పేరు కూడా పెట్టారు. ఈ విషయాన్ని జాకరిన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిం చాడు. తాను 18 ఏళ్లుగా పైలట్‌గా విధులు నిర్వర్తి స్తున్నా.. ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు ఎదురుకా లేదని తెలిపాడు. అయినప్పటికీ డాక్టర్ల సహాయంతో ఆ మహిళకు సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసినట్లు చెప్పాజు. 2020 లో ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ట్రావెల్ మెడిసిన్ నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. 1929 నుంచి 2018 మధ్య విమానాల్లో ఇలాంటి డెలివరీ ఘటనలు జరిగాయి. అందులో మొత్తం 74 మంది చిన్నారులు జన్మించగా.. వారిలో 71 మంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడైంది.

# బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారా?



# దిగ్గజ బ్యాంక్ గుడ్‌న్యూస్..



దేశంలో 85 ఏళ్ల చరిత్ర కలిగిన దిగ్గజ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. అందులో ఆ స్పెషల్ స్కీమ్ వడ్డీ రేటు పెంచింది. కొత్త రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. 5 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రైవేట్ రంగ బ్యాంకు జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. అందులో 555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ వడ్డీ రేట్లను 40 బెసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు తెలిపింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు నవంబర్ 11, 2023 నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు 1938 వ సంవత్సరంలో ప్రారంభమైంది.

555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్.. జమ్మూకశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్ల కోసం 555 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అందిస్తోంది. తాజాగా ఈ స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డొమెస్టిక్, ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ కస్టమర్లకు 7.10 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.50 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది. జమ్మూకశ్మీర్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు.. 7 రోజుల నుంచి 45 రోజుల వరకు టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై 4. 60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.91 రోజుల నుంచి 180 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4. 75 శాతం వడ్డీ అందిస్తుంది.181 రోజుల నుంచి 270 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.222 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్ డిపాజిట్లపై బ్యాంకు 6. 30 శాతం వడ్డీ రేటు ఇస్తోంది.271 రోజుల నుంచి 332 రోజుల డిపాజిట్లపై బ్యాంకు 6. 00 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది.333 రోజుల టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.334 రోజుల నుంచి ఒక ఏడాది లోపు డిపాజిట్లపై 6. 00 శాతం వడ్డీ అందిస్తుంది.ఒక ఏడాది నుంచి 554 రోజుల వరకు డిపాజిట్లపై బ్యాంకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. 555 రోజుల కాల పరిమితి కలిగిన డిపాజిట్లపై 7. 50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 556 రోజుల నుంచి రెండు ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 10 శాతం వడ్డీ కల్పిస్తోంది. 2 ఏళ్ల నుంచి 3

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు వస్తుండటం దీనికి కారణంగా చెప్పొచ్చు. ఆర్‌బీఐ కిందటేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోతున్న వేళ బ్యాంకులు.. లపై మంచి వడ్డీ అందిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఏ బ్యాంకులో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ప్రజలకు ఇన్వెస్ట్‌మెంట్లపై మనసు మళ్లింది. ముఖ్యంగా కరోనా తర్వాతి కాలంలో ప్రజల్లో ధోరణి మారింది. ఇక పొదుపులో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు వంటివి ఉన్నప్పటికీ.. వీటిల్లో రిస్క్ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే బ్యాంకుల్లో చేసే వారి సంఖ్య పెరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గత సంవత్సరం నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.50 శాతానికి చేర్చింది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. కేవలం సీనియర్ సిటజెన్లకు మాత్రమే కాదు.. ఎవరికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో మంచి రాబడి రావాలనుకుంటే వీటిని ఎంచుకోవచ్చు.

అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వడ్డీ రేట్లను పోల్చుకోవాలి. ఏ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తుందో చూడాలి. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇంకా టెన్యూర్లను బట్టి మారుతుంటాయి. అయితే రూ. కోటి లోపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా ఉన్నాయో మనం ఇప్పుడు చూద్దాం. 6 నెలల నుంచి ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5.25 శాతం నుంచి 5.75 శాతం వడ్డీ వస్తుంది. అదే ఏడాది నుంచి రెండేళ్ల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై 6.80- 7.10 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తోంది. ఇక ఐదేళ్లు పైబడిన డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఇస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకులో చూస్తే వడ్డీ రేట్లు 6 నెలల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై మాత్రం 4.75 శాతం నుంచి 6 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.70 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల డిపాజిట్లపై 7-7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఐదేళ్ల కంటే ఎక్కువ టెన్యూర్ డిపాజట్లపై ఐసీఐసీఐ బ్యాంక్.. 6.9 శాతం నుంచి 7 శాతం వరకు ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6 నెలల నుంచి ఏడాది టెన్యూర్ ఉన్న లపై 4.50 శాతం నుంచి 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సంవత్సరం నుంచి 2 ఏళ్ల కాల పరిమితి ఉన్న డిపాజిట్స్‌పై మాత్రం 6.60 శాతం నుంచి 7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక 2 సంవత్సరాల నుంచి మూడేళ్ల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7-7.15 శాతం ఇస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లు చేసే వారికి 6 నుంచి 6.25 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లపై 6.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక రెండేళ్ల నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.80-7 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్లు పైబడిన టెన్యూర్డ్ డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

# సహారా గ్రూప్ చీఫ్ మృతి..



సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణానంతరం ప్రధానంగా సెబీ వద్ద ఉన్న రూ.25 వేల కోట్ల నగదు ఫోకస్‌లోకి వచ్చింది. సహారా గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ సుబ్రతా రాయ్ కన్నుమూశారు. 75 ఏళ్ల ఆయన గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచినట్లు సహారా గ్రూప్ ప్రకటన చేసింది. అయితే, ఇప్పుడు ఓ అంశం తెరపైకి వచ్చింది. అదే సెబీ వద్ద పంపిణీ చేయకుండా ఉన్న రూ.25 వేల కోట్ల నిధులు అంశం వెలుగులోకి వచ్చింది. ఆ డబ్బులు సహారా ఇన్వెస్టర్లకు పంపిణీ చేస్తారా? సుబ్రతా రాయ్ మృతి నేపథ్యంలో ఏం జరగనుంది? అనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. ఆ వివరాలు ఓసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణానంతరం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఖాతాల ఉన్న పంపిణీ చేయని ఫండ్స్ రూ.25 వేల కోట్లు ప్రస్తుతం ఫోకస్ లోకి వచ్చాయి. ఆయన పోజీ స్కీమ్‌లతో నిబంధనలు అతిక్రమించినట్లు నియంత్రణ, చట్టపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2011లో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ.. రెండు సహారా గ్రూప్ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఉన్నాయి. బాండ్ల ద్వారా సుమారు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల ద్వారా సేకరించిన డబ్బులను రిఫండ్ చేయాలని ఆదేశించింది సెబీ. తమ రూల్స్, రెగ్యులేషన్స్‌ను అతిక్రమించినట్లు గుర్తించిన క్రమంలో ఈ ఆదేశాలు జారీ చేసింది సెబీ. దీర్ఘకాలం పాటు ఈ అంశంపై పోరాటం చేశారు సహారా చీఫ్ సుబ్రతా రాయ్. అయితే, సుప్రీం కోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 31, 2012న సెబీ ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సహారాకు చెందిన ఆ రెండు సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను 15 శాతం వడ్డీ రేటుతో తిరిగి చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, 95 శాతానికిపైగా ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేసినట్లు గ్రూప్ వెల్లడించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులకు తదుపరి రిఫండ్ కోసం సెబీ వద్ద దాదాపు రూ.24 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు తెలిపింది. 11 ఏళ్ల తర్వాత సుమారు రూ.138.07 కోట్లు రీఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు.. సెబీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంక్ ఖాతాలో రూ.24 వేల కోట్లు జమ చేయగా.. ఇప్పుడు అవి రూ.25 వేల కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. సెబీ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2023 నాటికి 19,650 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17,526 దరఖాస్తులకు సంబంధించి రూ. 138.07 కోట్లు రిఫండ్ చేసింది. అందులో వడ్డీ రూ.67.98 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మిగిలిన దరఖాస్తుల కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో వాటిని తిరస్కరించినట్లు తెలిపింది. ప్రస్తుతం సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మృతి చెందిన క్రమంలో మరోసారి ఆ రూ.25 వేల కోట్లు ఫోకస్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం సెబీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందని వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయ్..

పీఎం కిసాన్ నిధుల్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. నవంబర్ 15న ఝూరడ్ పర్యటనలో ఉన్న ప్రధాని.. 15వ విడత డబ్బుల్ని రైతుల అకౌంట్లలో వేశారు. మొత్తం 8 కోట్ల మందికిపైగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకుపైగా నగదు జమ అయింది. ఈ స్కీం కింద 15వ విడతలో భాగంగా ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేలు వచ్చి చేరాయి. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులు ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఈ ఓటీపీ బేస్ట్ ఇకేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ బేస్డ్ ఇ-కేవైసీ కోసం అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సందర్శించాలి. రైతుల సంక్షేమం కోసం.. పంట సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం.. దీనికింద అర్హులైన రైతులకు ఏటా పంటసాయం కింద రూ. 6 వేలు అందిస్తోంది. ప్రతి 4 నెలల కు ఓసారి రూ. 2 వేల చొప్పున ఇస్తోంది. ఈ డబ్బు లు నేరుగా రైతుల అకౌంట్లలో జమవుతాయి. ఇకేవైసీ పూర్తి చేసిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బు లు పడతాయని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. డబ్బులు పడకున్నా.. అసలు బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో కూడా చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పీఎం కిసాన్ పోర్టల్‌లో బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా , బ్లాక్, విలేజ్ ఎంటర్ చేసి గెట్ రిపోర్ట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ పేరు ఉందో లేదో తెలుస్తోంది.

# సెకెనుకి 150 సినిమాలు..

గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ అభివృద్ధిలో చైనా తనదైన ముద్ర వేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని సైతం అధిగమించి ముందుకెళ్తోంది. తాజాగా, ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన మరో సంచలనానికి తెరతీసింది డ్రాగన్. ఏకంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆవిష్కరించి.. ఆశ్చర్యానికి గురిచేసింది. దీని వేగం 1.2 టెరా బైట్స్ కాగా.. ఇప్పటి వరకూ అమెరికాలో ఉన్న 5 జీ వేగం 400 గిగా బైట్లు. సాంకేతిక అభివృద్ధి విషయంలో చైనా మరో సంచలనా నికి తెరతీసింది. ప్రపంచంలోని అత్యంత వేగ వంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను చైనా సంస్థ లు సోమవారం ఆవిష్కరించాయి. సెకనుకు 1.2 టెరాబైట్ డేటాను ప్రసారం చేయగల సామర్థ్యం దీని సొంతమని సౌత్ చైనా మార్నిం గ్ పోస్ట్ కథనం పేర్కొంది. ఈ వేగం ప్రస్తుత ప్రధాన ఇంటర్నెట్ మార్గాల కంటే పది రెట్లు ఎక్కువని తెలిపింది.



ఈ ప్రాజెక్ట్‌ను సింఘువా విశ్వవిద్యాలయం, చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టాయి. మొత్తం 3,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ఈ నెట్‌వర్క్.. బీజింగ్, వుహాన్, గ్వాంగ్జూలను విస్తృతమైన ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానం చేస్తుంది. సెకనుకు 1.2 టెరాబైట్‌ల (1,200 గిగాబైట్‌లు) డేటాను ప్రసారం చేసే సామర్థ్యా న్ని కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు సెకనుకు కేవలం 100 గిగాబైట్ల వేగంతో పనిచేస్తాయి. అమెరికా ఇటీవలే సెకనుకు 400 గిగాబైట్ల వేగంతో 5జీ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించింది. ముఖ్యంగా బీజింగ్-వుహాన్-గ్వాంగ్జూ కనెక్షన్ చైనా భవిష్యత్తు ఇంటర్నెట్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగం. దశాబ్దం పాటు కొనసాగిన కార్యాచరణ, జాతీయ చైనా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నెట్‌వర్క్ (సెర్నెట్) కృషికి ఫలితం ఇది. జులైలో యాక్టివ్ చేసిన ఈ ప్రాజెక్టును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నెట్‌వర్క్ అన్ని ఆపరేషనల్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసి, విశ్వసనీ యంగా పనిచేసినట్టు అధికారులు తెలిపారు. హువాయి టెక్నాలజీస్ వైస్-ప్రెసిడెంట్ వాంగ్ లీ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ నిజంగా ఎంత వేగం గా ఉందో అర్థం చేసుకోవడానికి ఇదో ఉదా హరణ అని అన్నారు. 'ఇది కేవలం ఒక సెకను లో 150 హై-డెఫినిషన్ ఫిల్మ్‌లకు సమానమైన డేటాను బదిలీ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది' అని వివరించారు. 'సూపర్‌ఫాస్ట్ లైన్ విజయవంతమైన ఆపరేషన్ మాత్రమే కాదు, చైనాకు ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్‌ను నిర్మించడానికి అధునాతన సాంకేతికతను కూడా అందిస్తుంది'అని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఎఫ్ఐటీఐ ప్రాజెక్ట్ లీడర్ వు జియాన్‌పింగ్ వ్యాఖ్యానించారు. సింఘువా యూనివర్సిటీకి చెందిన జు మింగ్‌వీ దీనిని సూపర్‌ఫాస్ట్ రైలు ట్రాక్‌తో పోల్చారు. అదే స్థాయిలో డేటాను తీసుకువెళ్లేందుకు 10 సాధారణ ట్రాక్‌ల అవసరాన్ని ఇది భర్తీ చేస్తుందని, ఫలితంగా మరింత ఖర్చుతో కూడుకున్న, నిర్వహించదగిన వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. దీనికి అవసరమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్నీ దేశీయంగా తయారుచేసినట్టు ఆయన వెల్లడించారు.

# నా బ్లడ్‌తో మా నాన్న వయసు తగ్గిపోయింది



భూమిపై పుట్టిన ప్రతి జీవీ గిట్టక మానదు.. ఎంతటి వాళ్లైనా మరణాన్ని తప్పించుకోలేరు. కానీ, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిత, వైద్యం ద్వారా వయసురీత్యా శరీరంలో వచ్చే మార్పులను మాత్రం తప్పించుకోవచ్చని చెబుతున్నారు. వయసు పెరుగుతున్నా కొద్దీ తమ శరీరంలో చోటుచేసుకునే మార్పులపై చాలా మంది నిరాశకు గురవుతారు. ఈ నిరుత్సాహాన్ని తగ్గించేందుకు సరికొత్త టెక్నాలజీ పుట్టుకొచ్చింది దీని ద్వారా ఆరోగ్యకరంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

అమెరికాకు చెందిన వ్యాపారవేత్త బ్రెయిన్ జాన్సన్ జన్యుపరమైన చికిత్సతో తన వయసు తగ్గించుకోడానికి ఏడాదికి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చికిత్స వల్ల తన వయసు మాత్రమే కాకుండా అతడి తండ్రి వయసు కూడా తగ్గిపోయిందని చెప్పాడు. తన రక్తాన్ని ఎక్కించుకున్న తన తండ్రి వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని ట్వీట్ చేశాడు. తన ఒంటి నుంచి తీసిన లీటరు ప్లాస్మాను 71 ఏళ్ల వయసున్న తన తండ్రికి ఎక్కించడంతో ఆయన వయసు 46కు తగ్గిపోయిందని ట్విట్టర్‌లో వెల్లడించాడు. అయితే, ఈ ప్రక్రియలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ఫలితాల విషయంలో కొన్ని పరిమితులను గుర్తించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని లీటరు ప్లాస్మాను స్వీకరించిన తర్వాత మా నాన్న (71 ఏళ్లు) వృద్ధాప్య వేగం 25 సంవత్సరాలకు సమానంగా తగ్గింది.. చికిత్స తీసుకున్నన ఆరు నెలల తర్వాత కూడా అదే స్థాయిలో ఉంది. అంటే ఏమిటి? మనం ఎంత పెద్దవారైతే అంత వేగంగా వృద్ధాప్యం వస్తుంది. నా ప్లాస్మాలో 1 లీటరు తీసుకున్న తర్వాత మా నాన్న 46 ఏళ్ల వయస్సుకు తగ్గిపోయారు.. గతంలో అతను 71 ఏళ్ల వయస్సు వృద్ధాప్యంలో ఉన్నాడు. నేను అతడి రక్తం పంచుకుపుట్టిన వ్యక్తిని' అని ట్వీట్ చేశారు. ఆయన వృద్ధాప్య రేటు తగ్గడానికి కారణం తన నుంచి తీసుకున్న లీటరు కంటే అతడి స్వంత ప్లాస్మాలోని 600 మిల్లీలీటర్లను తొలగించడం వల్ల కావచ్చునని కూడా అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వయసు తగ్గించేందుకు తాను తీసుకుంటున్న చికిత్సల గురించి బ్రెయిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. చికిత్సలో భాగంగా రోజుకు 111 ఔషధాలను తీసుకుంటూ.. పురోగతిని ట్రాక్ చేయడానికి వివిధ ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలను కూడా ఉపయోగిస్తున్నారు. తలపై ఎరుపు కాంతికి, మలం నమూనాలను సేకరించడానికి బేస్ బాల్ టోపీని ధరిస్తారు. అంతేకాదు, రాత్రివేళ అంగస్తంభనలను గమనించేందుకు పురుషాంగానికి చిన్న జెట్ ప్యాక్‌ను అమర్చి నిద్రపోతారు. తన మొత్తం శరీరాన్ని యాంటీ ఏజింగ్ అల్గారిథమ్‌కి మార్చడమే లక్ష్యమని జాన్సన్ చెప్పారు. ప్రస్తుతం ఆయన వయసు 46 ఏళ్లు కాగా.. అవయవాలు 18 ఏళ్ల యువకుడిలా పనిచేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయం 5 గంటల కల్లా నిద్రలేచే జాన్సన్.. 11 గంటలకే లంచ్ పూర్తిచేస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య 2,250 క్యాలరీల ఆహారం తీసుకుంటారు. రాత్రి 8.30 గంటలకే నిద్రపోతారు. ఈ చికిత్స కోసం ఏకంగా 30 మంది వైద్యులను నియమించుకోవడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఆయుధాలు అమ్ముకుంటోందా..?

పాకిస్థాన్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు రాజకీయంగా అస్థిరత ఏర్పడగా.. మరోవైపు.. ఆర్థిక సంక్షో భంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశం గురించి సంచలన విషయం ఒకటి బయట పడింది. ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయిన పాక్.. తమ వద్ద ఆయుధాలను బయటి దేశాలకు విక్రయించి.. డబ్బులు సమకూర్చుకుంటోందని కథనాలు వెలువడటం సంచలనంగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటికి వచ్చేందుకు తమ వద్ద ఉన్న ఆయుధాలను విక్రయిస్తోందని పాక్ మీడియా పేర్కొనడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య దాదాపు 2 ఏళ్లుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో డబ్బులు సంపాదించుకు నేందుకు పాకిస్థాన్ ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమ్ముకుంటోందని పేర్కొంది. ఈ ఆయుధా లను విక్రయించడంలో భాగంగా గత సంవత్సరం పాకిస్థాన్.. అమెరికాకు చెందిన 2 ప్రైవేట్ కంపెనీలతో ఆయుధ ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఆ ఒప్పందం ద్వారా 364 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో రూ. 3 వేల కోట్లకు పైగా పాకిస్థాన్ సంపాదించినట్లు తెలుస్తుంది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధంలో భాగంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్ ఈ రూ.3 వేల కోట్లను సంపాదించిందని పాక్ మీడియా తెలిపింది. అమెరికన్ ఫెడరల్ ప్రొక్యూర్‌మెంట్ డేటా సిస్టమ్ నుంచి వెల్లడైన ఈ ఒప్పందం వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన గ్లోబల్ మిలిటరీ, నార్త్రోప్ గ్రుమ్మన్ అనే రెండు కంపెనీలకు 155 ఎంఎం షెల్స్‌ను విక్ర యించేందుకు పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకు ందని బీబీసీ ఉర్దూ ఒక కథ నాన్ని ప్రసారం చేసింది. అయితే డబ్బును సమకూర్చుకునేందుకు తాము ఆయుధాలను విక్రయించినట్లు వస్తున్న వార్తలు, కథనాలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌కు తాము ఎలాంటి మందుగుండు సామాగ్రిని అందించలేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. ఇక ఇదే విషయాన్ని ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం కూడా వెల్లడిం చింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపణ లను కొట్టిపారేసింది. ఈ మేరకు ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య తటస్థ విధానాన్ని కొనసాగిస్తోందని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు వారికి ఎలాంటి ఆయుధాలు గానీ.. మందుగుండు సామాగ్రిని కానీ అమ్ముకోలేదని స్పష్టం చేసింది. అయితే ఈ ఒప్పందాలు జరిగినట్లు చెబుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ డెమోక్రటి క్ మూవ్‌మెంట్ పాలనలో జరిగాయని పేర్కొంది. అయితే గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ ప్రభుత్వాన్ని.. పీఎండీ పార్టీ గద్దె దింపిందని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించిన సమయంలో అప్పుడు ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ రష్యాలో పర్యటించినట్లు పాక్ తెలిపింది. మరోవైపు.. బీబీసీ ఉర్దూ ఇచ్చిన నివేదిక ప్రకారం.. అమెరికా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ మిలిటరీ కంపెనీకి 232 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని తెలిపింది. ఇక నార్త్‌రోప్ గ్రుమ్మన్‌తో 131 మిలియన్ డాలర్లు అంటే రూ.వెయ్యి కోట్ల విలువైన మరో ఒప్పందంపై పాక్ సంతకం చేసిందని తెలుస్తోం ది. ఈ ఒప్పందాల గడువు అక్టోబర్ 2023 అంటే గత నెలతో ముగిసింద ని బీబీసీ ఉర్దూ నివేదికలో వెల్లడైంది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్ నుంచి ఐదుసార్లు రావల్పిండిలో ల్యాండ్ అయిన బ్రిటిష్ మిలటరీ కార్గో విమానంలో ఆ ఆయుధాలను సరఫరా చేశారని ఈ నివేదికలో ఆరోపణలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆయుధాల ఎగుమతులు 3 వేల శాతం పెరిగాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ డేటా కూడా ప్రకటించిందని బీబీసీ ఉర్దూ సాక్ష్యాలను కూడా వెల్లడించింది. పాకిస్తాన్ 2021-22లో 13 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.100 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేయగా.. 2022-23 లో 415 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3500 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది.



# ఫస్ట్ లుక్...



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రేక్షకులకు ప్రత్యేక కానుకగా 'కొత్త మలుపు' సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా, భైరవి అర్ధ్యా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంతో రూపొందుతోంది. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రేమ, సస్పెన్స్, హాస్యం మేళవింపుగా ఉంటాయని చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా, త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఈ చిత్రాన్ని తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. దర్శకత్వ బాధ్యతలను శివ వరప్రసాద్ కేశనకుర్తి నిర్వర్తిస్తుండగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. ఈ కథలో ప్రధాన పాత్రలో ఆకాష్ కనిపించనుండగా, ఆయనకు జోడీగా భైరవి అర్ధ్యా నటిస్తోంది. ఈ జంట తెరపై బావ,మరదలుగా కనిపించడం విశేషం. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో గ్రామీణ శైలి, సహజమైన భావోద్వేగాలు స్పష్టంగా కనిపిస్తూ ప్రేక్షకుల్లో కుతూహలం పెంచుతోంది. క్యాస్టింగ్ విషయానికి వస్తే, ఈ సినిమాలో సీనియర్ నటులు రఘు బాబు, పృథ్వీ, ప్రభావతి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరితో పాటు మహేందర్, డీడీ శ్రీనివాస్, కిట్టయ్య తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. అనుభవజ్ఞులైన ఈ నటుల సమాహారం కథకు బలాన్నిచ్చేలా ఉందని చిత్ర బృందం భావిస్తోంది."ఈ సినిమాను రొమాంటిక్ లవ్ సస్పెన్స్‌తో పాటు హాస్యరసాన్ని కలగలిపి రూపొందించాం. ఆకాష్,భైరవి జోడీ చాలా చక్కగా కుదిరింది. వీరు బావ,మరదలుగా నటించడం కథకు కొత్తదనం తీసుకొస్తుంది. సంక్రాంతి కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేయడం ఆనందంగా ఉంది. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని తెలిపారు. నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ, "ఈ చిత్రాన్ని పూర్తిగా విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిస్తున్నాం. గ్రామీణ వాతావరణంలో సాగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం" అని వెల్లడించారు. మొత్తంగా ప్రేమ, సస్పెన్స్, హాస్యాన్ని సమతుల్యంగా మేళవిస్తూ రూపొందుతున్న 'కొత్త మలుపు' సినిమా ఫస్ట్ లుక్‌తోనే మంచి ఆసక్తిని సంపాదించుకుంది. త్వరలోనే విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతవరకు అలరిస్తుందో చూడాల్సి ఉంది.



# గ్లింప్స్‌రిలీజ్..

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) హీరోగా అరంగేట్రం చేయబోతున్నారు. 'బలగం' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన దర్శకుడు వేణు యెల్దండి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఎల్లమ్మ' సినిమాలో ఆయన కథానాయకుడిగా నటిస్తున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం ఈ చిత్ర కాన్సెప్ట్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌లో 'పర్షి' అనే పాత్రలో దేవిశ్రీ ప్రసాద్‌ను పరిచయం చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో, ఒంటిపై చొక్కా లేకుండా డప్పు వాయిస్తూ డీఎస్పీ సరికొత్త అవతారంలో కనిపించారు. గాలికి తిరుగుతున్న వేపాకు, తుపాను, మేక... ఆధ్యాత్మిక, జానపద అంశాలతో కూడిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం జానపద నేపథ్యంతో కూడిన ఒక మ్యూజికల్ సోషల్ డ్రామాగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు డీఎస్పీనే సంగీతం అందిస్తుండగా, టీ-సిరీస్ సంస్థ మ్యూజిక్ హక్కులను సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా చిత్రంగా 'ఎల్లమ్మ'ను విడుదల చేయనున్నారు. గతంలో ఈ ప్రాజెక్టులో వేరే హీరోల పేర్లు వినిపించినప్పటికీ, చివరికి డీఎస్పీనే ఖరారయ్యారు. త్వరలోనే మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటించనున్నట్లు నిర్మాతలు తెలిపారు.

# తొలి హిందీ సినిమా



ప్రముఖ నటి సాయి పల్లవి హిందీలో అరంగేట్రం చేస్తున్న 'ఏక్ దిన్' సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన వెంటనే వివాదంలో చిక్కుకుంది. గురువారం చిత్రబృందం విడుదల చేసిన ఈ పోస్టర్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్‌ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా పోస్టర్‌ను ఒక థాయ్ సినిమా నుంచి అచ్చుగుద్దినట్టు కాపీ కొట్టారని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఈ చిత్రం ఒక థాయ్ సినిమాకు అధికారిక రీమేక్ అని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, ఒరిజినల్ సినిమా పోస్టర్‌నే ఎలాంటి మార్పులు లేకుండా వాడేశారని, చివరికి హిందీ టైటిల్ 'ఏక్ దిన్' కూడా అసలు సినిమా టైటిల్‌కు అనువాదమేనని రెడిట్ వంటి సోషల్ మీడియా వేదికల్లో యూజర్లు కామెంట్లు పెడుతున్నారు. "ఒరిజినల్ సినిమా పోస్టర్‌నే వాడేశారు. టైటిల్‌ను కూడా అనువదించి పెట్టేశారు" అని ఒక యూజర్ పేర్కొనగా, "కొత్తగా ఏదైనా ప్రయత్నించి ఉండాల్సింది కదా?" అని మరో యూజర్ అభిప్రాయపడ్డారు. ఫస్ట్ లుక్‌తోనే కాపీ ఆరోపణలు రావడం సినిమాపై చర్చకు దారితీసింది.

# ప్రేక్షకులకు కృతజ్ఞతలు





సంక్రాంతిని నవ్వుల పండగలా మార్చడానికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో థియేటర్లలో అడుగు పెట్టారు హీరో నవీన్ పొలిశెట్టి. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమ ర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథనాయిక. భారీ అంచనాలతో సంక్రాంతి కానుకగా బుధవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం.. మొదటి ఆట నుంచే అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో సక్సెస్ ప్రెస్‌మీట్ నిర్వహించిన చిత్ర బృందం ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు తమ సంతోషాన్ని పంచుకుంది.

నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ,'ఓవర్సీస్‌లో ప్రీమియర్ షోల నుంచే అద్భుతమైన స్పందన లభించింది. నాన్ స్టాప్ ఎంటర్టైన్మెంట్ అంటూ ప్రేక్షకుల నుంచి ఈ స్థాయి స్పందన రావడం సంతోషంగా ఉంది. ఇంకా సినిమా చూడనివారు టికెట్ బుక్ చేసుకొని వెళ్ళండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఫస్ట్ హాఫ్, సెకండ్ హాఫ్ అనే తేడా లేకుండా సినిమా అంతా నవ్వుతూనే ఉన్నారు ప్రేక్షకులు. అదే సమయంలో క్లైమాక్స్‌లో ఎమోషన్ కూడా బాగా వర్కౌట్ అయిందని అంటున్నారు. హాయిగా నవ్వుకుందామని వస్తే, చివరిలో కంటతడి పెట్టించారు అంటూ ఎందరో ప్రశంసిస్తున్నారు. మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌ని ఇచ్చిన ప్రేక్షకులకు పేరుపేరునా కృతజ్ఞతలు' అని అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ,'ఈ సినిమాపై ముందు నుంచి నమ్మకంగా ఉన్నాము. ఆ నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. అన్ని చోట్లా సినిమాకి పాజిటివ్ టాక్ వస్తోంది. ప్రేక్షకులు సినిమాలో కామెడీని ఎంత ఎంజాయ్ చేస్తున్నారో.. అంతకన్నా ఎక్కువ చివరిలో ఎమోషన్‌కి కనెక్ట్ అవుతున్నారు. రానున్న రోజుల్లో థియేటర్ల సంఖ్య పెరిగే అవకాశముంది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో భారీ వసూళ్లు వస్తాయి' అని తెలిపారు.

# స్టోరీని మార్చేశారా

బాలీవుడ్‌లో దుమ్మురేపుతున్న లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'దురంధర్'. ఇది రణవీర్ సింగ్‌కి కమ్ బ్యాక్ మాత్రమే కాదు, అక్షయ్ ఖన్నాకి నటుడిగా అద్భుతమైన పేరు తెచ్చిపెట్టింది. ముఖ్యంగా రెహ్మాన్ డకైత్ పాత్రలో అక్షయ్ ఖన్నా గొప్పగా నటించి... స్క్రీన్ మీద చెలరేగిపోయాడు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలు కొడుతున్న 'దురంధర్' సినిమా విజయంతో అందరి దృష్టి 'దురంధర్ 2' మీద పడింది. అయితే ఈ విజయంతో మేకర్స్ అలర్ట్ అయ్యారు. మళ్లీ స్టోరీ లైన్ ను మార్చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

'దురందర్' సూపర్ హిట్ కావడంతో.. సెకండ్ పార్ట్ పై ఎక్స్‌పెక్టేషన్స్ అమాంతం పెరిగిపోయాయి. దానికి తగినట్టు మేకర్స్ మరింత డ్రామాను జోడిస్తున్నారు. వాస్తవానికి రెండో పార్ట్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. మార్చి 19, 2026న 'దురంధర్ 2'ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ డైరెక్టర్ ఆదిత్యధర్ ఇప్పుడు కొన్ని కీలక సన్నివేశాలను రీ-షూట్ చేస్తున్నట్టు రిపోర్టులు వస్తున్నాయి. అంతేకాదు.. ఈ రీషూట్ లో మరో సర్ ప్రైజ్ ఉన్నట్టుగా తెలుస్తోంది.



# ఎంజాయ్ చేస్తున్నారు

రవితేజ నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. ఈనెల13న గ్రాండ్‌గా విడుదలైన ఈ సినిమా సంక్రాంతి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మీట్ నిర్వహించారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ, 'మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన తెలుగు ప్రేక్షకులందరికీ థ్యాంక్స్. మా హీరో రవితేజకి, హీరోయిన్స్‌కి, మా సినిమాలో నటించిన అందరికీ ధన్యవాదాలు. అలాగే మా టెక్నీషియన్స్ ప్రకాష్, ప్రసాద్, బీమ్స్, కొరియోగ్రాఫర్స్, రైటర్స్ అందరికీ చాలా థ్యాంక్స్. నేను రెండుసార్లు భ్రమరాంభ థియేటర్‌కి వెళ్ళాను. ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమా టికెట్ రేట్లు అందరికీ అందుబాటులో ఉండే ధరల్లోనే ఉన్నాయి. తెలంగాణలో సింగిల్ స్క్రీన్స్ రూ. 175, మల్టీప్లెక్స్ రూ. 200, ఆంధ్రాలో సింగిల్ స్క్రీన్ రూ.195, మల్టీప్లెక్స్ రూ.250 ఉన్నాయి. అందరూ ఫ్యామిలీతో కలిసి వెళ్లి ఎంజాయ్ చేయండి' అని తెలిపారు. 'బిగినింగ్ నుంచి చివరి వరకు ప్రేక్షకులను నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా. మేము అనుకున్న టార్గెట్‌ని 100% రీచ్ అయ్యాం. ఆడియన్స్ నాన్ స్టాప్‌గా నవ్వుతున్నారు. అన్ని పాత్రలు కూడా హిలేరియస్‌గా ఉన్నాయి. నా సినిమాలు ఫ్యామిలీ ఆడియన్స్ హ్యాపీగా చూడొచ్చు అని అంటారు. ఈ సినిమాతో ఆ ఆడియన్స్ డబుల్ అయ్యారు. ఈ సినిమా అందరికీ ఇంత బాగా నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఆడియో బ్లాక్‌బస్టర్ అయిందంటే ఆ క్రెడిట్ అంతా బీమ్స్‌కి వెళుతుంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా నెక్స్ట్ లెవెల్ ఇచ్చారు' అని డైరెక్టర్ కిషోర్ తిరుమల చెప్పారు.



Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.